సంపుటి : 18
సంచిక : 180
Vol : 18
Issue : 180

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, ఆదివారం 13 సెప్టెంబర్ 2026
Warangal, Sunday 13 September 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts





WANTED

పీపుల్స్‌డైరీ దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సెంటర్లు

◆ హనుమకొండ ◆ కరీంనగర్ ◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం ◆ జనగామ ◆ మహబూబాబాద్ ◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్

Cell : 9493019044
9618509859



www.epaper.peoplesdairynews.com

www.peoplesdairynews.com


## ప్రధాని మోడీ దౌత్య విజయం

2లో



# సాన్నిద్ధం..!

- ‘దిల్లీ డిక్లరేషన్’కు బ్రిక్స్ దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం..

అభివృద్ధి చెందుతున్న దేశాలు నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలి

నాయకత్వం వహించడానికి భారత్ సిద్ధం..

స్థిరత్వం, వినూత్నత, సహకారం, సుస్థిరతలే మా ప్రాధాన్యతలు

బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ

పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : బ్రిక్స్ దేశాల కూటమి 20వ శిఖరాగ్ర సదస్సు న్యూఢిల్లీ లోని భారత మండపంలో శనివారం ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సదస్సు లాంఛనంగా ప్రారంభించి.. ప్రపంచ దేశాధినేతలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలు ఇకపై ఇతరులు తీసుకునే నిర్ణయాలను అనుసరించేవిగా ఉండకూడదని, శాసించే స్థాయికి చేరుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. అంతేకాదు, ఇందుకు భారత్ నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉందని ఆయన ప్రకటన చేశారు.

రెండు రోజుల పాటు జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు 2026ను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో సహా ప్రపంచ దేశాల నాయకులకు ఆయన ఘన స్వాగతం పలికారు. ప్రారంభోపన్యాసం చేసిన ఆయన నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ‘భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష

(మిగతా 2లో...)



## పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

- గణేశ్ ఉత్సవాల నిర్వహణపై సీఎం కీలక ఆదేశాలు..
- శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలి

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పండుగ వేళ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఏ చిన్న ఇబ్బంది కలగకుండా సహాయ సహకారాలు అందించాలన్నారు. మున్సిపల్, పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని నిర్దేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలని సూచించారు. ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలన్నారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని అన్నారు. సమస్యలు ఏమున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు వివరించారు. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని


(మిగతా 2లో...)




## రైల్వే స్టేషన్లకు పునర్జన్మ

- తెలంగాణలో మారుతున్న రైల్వే స్టేషన్ల రూపురేఖలు
- మరికొద్ది నెలల్లో అందుబాటులోకి....
- చకచక సాగుతున్న పనులు
- కీలక రైల్వే స్టేషన్లకు అమత్‌భారత్ కళ
- ఊహించని విధంగా సౌకర్యాల కల్పన
- ఎయిర్‌పోర్ట్‌ను తలపించేలా సికింద్రాబాద్ స్టేషన్

2వ పేజీలో..





బాధితురాలు

## పట్టా మాయ.. భూమి కబ్జా

- పేదింటి భూమిపై అక్రమార్కుడి కన్ను
- 20 ఏండ్ల సాగుకు ఎసరు
- నకిలీ పత్రాలతో అక్రమ పట్టా...
- రాత్రికి రాత్రే మిరపపంట ధ్వంసం
- బోదిబోమంటున్న బాధితులు

పీపుల్స్‌డైరీ–రేగొండ (నిఘాంటీం) :
రేగొండ మండలం రామన్నగూడెం తండా గ్రామంలో భూ కబ్జా భాగోతం వెలుగులోకి వచ్చింది. సుమారు 20 ఏళ్లుగా ఒక పేద కుటుంబం సాగు చేసుకుంటున్న భూమికి, దొంగ పత్రాలు సృష్టించి ఓ కబ్జాదారుడు అక్రమంగా పట్టా చేపించుకున్న ఘటనపై సర్వత్రా ఆగ్రహంవ్యక్తమవుతోంది.

వివరాల్లోకి వెళితే రామన్నగూడెం తండా గ్రామానికి చెందిన బాధిత కుటుంబం గత 20 ఏళ్లుగా ఒక భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఈ భూమిని వారు అన్వర్ కుటుంబం వద్ద కొనుగోలు చేసినట్లు గ్రామస్తులు సైతం చెబుతున్నారు. అయితే ఈ భూమికి సంబంధించి అసలు యజమాని అయిన అన్వర్ కుటుంబం స్పందిస్తూ ఈ భూమిని మేము బాధిత కుటుంబానికే విక్రయించాము. ప్రస్తుతం పట్టా చేపించుకున్న (మిగతా 2లో...)

## సానుకూలతే విజయమంత్రం

- ఆలోచన మారితే.. జీవితం మారుతుంది!
- నెగెటివ్‌ను పక్కనపెట్టి.. పాజిటివ్‌తో ముందడుగు
- విజయానికి సానుకూల ఆలోచనలే బలం

నేడు పాజిటివ్ థింకింగ్ డే..

### బీ పాజిటివ్..

వల్లంపట్ల క్రిష్ణాకర్ - నెట్‌వర్క్ ఇన్‌చార్జి

ఒకే పరిస్థితి.. ఒకే సమస్య.. కానీ ఇద్దరు వ్యక్తుల స్పందన మాత్రం భిన్నంగా ఉంటుంది. ఒకరు “ఇది నా వల్ల కాదు” అంటూ వెనక్కి తగ్గితే.. మరొకరు “ఎలా అయినా సాధిస్తాను” అంటూ ముందుకు సాగుతారు. పరిస్థితి ఒక్కటే అయినా.. ఫలితాన్ని మార్చేది వారి ఆలోచనా విధానం. మనిషి జీవితాన్ని ప్రభావితం చేసే శక్తివంతమైన సాధనాల్లో సానుకూల ఆలోచన కూడా ఒకటి. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా పాజిటివ్ థింకింగ్ డే ను నిర్వహిస్తారు. ప్రతికూల పరిస్థితు ల్లోనూ ఆశావహ దృక్పథంతో ముందుకు సాగడం, మన ఆలోచనలను సానుకూలంగా మలచుకోవడం, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ రోజు ప్రధాన ఉద్దేశం.




**ఆలోచనలే.. జీవితానికి దిశ**

మనిషి ముందుగా ఏదైనా సాధించాలంటే అది అతని ఆలోచనల్లో రూపుదిద్దుకోవాలి. “నేను చేయగలను” అనే నమ్మకం ప్రయత్నానికి బలాన్నిస్తే.. “నా వల్ల కాదు” (మిగతా 2లో...)

## తరాలకు వారధులు

నేడు ‘గ్రాండ్ పేరెంట్స్ డే’

కొండపర్తి కిరణ్ – ప్రధాన ప్రతినిధి :

బాల్యం అంటే అమ్మానాన్నల ప్రేమతో పాటు తాతయ్య.. అమ్మమ్మల ఆప్యాయత కూడా గుర్తుకొస్తుంది. వారి ఒడిలో కూర్చొని విన్న కథలు.. చెప్పిన సామెతలు.. నేర్పిన నీతులు.. పెట్టిన ముద్దులు.. చూపిన ప్రేమ.. ఇవన్నీ జీవితాంతం మదిలో నిలిచిపోయే జ్ఞాపకాలు. పిల్లలకు తాతయ్య, అమ్మమ్మలు కేవలం కుటుంబంలోని పెద్దలు మాత్రమే కాదు.. ఒక భరోసా.. ఒక అనుభవాల నిధి.. ఒక ప్రేమ ప్రపంచం.

ఈ ప్రత్యేక బంధాన్ని గుర్తుచేసుకుంటూ ప్రతి ఏడాది సెప్టెంబర్‌లోని రెండో ఆదివారం ‘నేషనల్ గ్రాండ్ పేరెంట్స్ డే’ను నిర్వహిస్తారు. పెద్దలను గౌరవించడం.. వారి పాత్రను గుర్తించడం..

(మిగతా 2లో...)

- అనుబంధాల ఆనందం.. అనుభవాల అక్షరం!
- తాతయ్య.. అమ్మమ్మల ఒడిలోనే బాల్యానికి వికాసం
- తరగని పెద్దల ప్రేమ.. విలువల పాఠాలు
- మారిన కుటుంబ వ్యవస్థ.. తగ్గుతున్న అనుబంధాలు
- డిజిటల్ వినోదంతో పెద్దలతో పెరుగుతున్న దూరం
- కనుమరుగవుతున్న ఆత్మీయతను ఒడిసిపడుదాం...



పీపుల్స్‌డైరీ
వరంగల్
ఆదివారం, 13 సెప్టెంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 180



# రైల్వే స్టేషన్లకు పునర్జన్మ

- తెలంగాణలో మారుతున్న రైల్వే స్టేషన్ల రూపురేఖలు
- మరికొద్ది నెలల్లో అందుబాటులోకి....
- చకచక సాగుతున్న పనులు
- కీలక రైల్వే స్టేషన్లకు అమత్‌భారత్ కళ
- ఊహించని విధంగా సౌకర్యాల కల్పన
- ఎయిర్‌పోర్ట్‌ను తలపించేలా సికింద్రాబాద్ స్టేషన్

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణలో రైల్వే స్టేషన్ల రూపురేఖలు మారుతున్నాయి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద చేపడుతున్న పునరాభివృద్ధి పనుల్లో ప్రయాణికుల సౌకర్యాలతోపాటు పర్యావరణహిత సదుపాయాలకు రైల్వేశాఖ ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్రంలోని పలు కీలక స్టేషన్లలో పనులు దాదాపు పూర్తికావడంతో.. మిగిలిన పనులను వేగంగా ముగించి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేస్తున్నారు. రామగుండం, జనగామ, మహబూబాబాద్, బాలబ్రహ్మేశ్వర జోగులాంబ స్టేషన్లలో పనులు 99 శాతం పూర్తయ్యాయి. నల్గొండ, మల్కాజిగిరి స్టేషన్లలో 97 శాతం, యాకుత్‌పురలో 91 శాతం, వికారాబాద్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయి. కాజీపేట, షాద్‌నగర్, మిర్యాలగూడ వంటి స్టేషన్లలోనూ 85 నుంచి 99 శాతం వరకు పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు పూర్తయిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రారంభోత్సవాలు నిర్వహించేలా రైల్వేశాఖ ఏర్పాట్లు చేస్తోంది.

పునరాభివృద్ధి పనుల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. స్టేషన్లలో విద్యుత్ అవసరాలను సాధ్యమైనంత వరకు సౌర విద్యుత్‌తో తీర్చేందుకు సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికులు తమ విద్యుత్ వాహనాలను స్టేషన్ ప్రాంగణంలోనే ఛార్జింగ్ చేసుకునేలా ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. వర్షపు నీటి సంరక్షణ, పచ్చదనం పెంపు వంటి చర్యలకూ ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కోసం విశాలమైన ప్లాట్‌ఫారాలు, ఆధునిక వెయిటింగ్ హాళ్లు, ఏసీ గదులు, వీఐపీ లాంజ్‌లు, కొత్త బుకింగ్ కౌంటర్లు నిర్మిస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారులతో ప్రయాణించే వారికి ఇబ్బందులు లేకుండా లిఫ్టులు, ఎస్కలేటర్లను ఏర్పాటు చేస్తున్నారు. స్టేషన్ పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గించేలా పార్కింగ్ షెడ్లు, సర్క్యులేటింగ్ ఏరియాలను కూడా అభివృద్ధి చేస్తున్నారు.

తెలంగాణలోనే అతిపెద్ద రైల్వే పునరాభివృద్ధి ప్రాజెక్టుల్లో సికింద్రాబాద్ స్టేషన్ కీలకంగా నిలుస్తోంది. రూ.714.73 కోట్ల అంచనా వ్యయంతో స్టేషన్‌ను ప్రపంచస్థాయి సౌకర్యాలతో మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటివరకు నిర్మాణ పనులు 67 శాతం పూర్తయ్యాయి. 2027 జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. స్టేషన్ ఉత్తరం వైపు 400 కార్లు, దక్షిణం వైపు 200 కార్ల పార్కింగ్ సదుపాయం కల్పించనున్నారు. ప్రయాణికుల రాకపోకలను సులభతరం చేసేందుకు 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, రెండు ట్రావెలేటర్లు ఏర్పాటు చేయనున్నారు. సికింద్రాబాద్ ఈస్ట్, వెస్ట్ మెట్రో స్టేషన్లు, బస్‌స్టేషన్‌ను రైల్వే స్టేషన్‌తో అనుసంధానించేలా స్కైవాక్ నిర్మిస్తున్నారు. పర్యావరణహిత మౌలిక వసతుల్లో భాగంగా 5000 కిలోవాట్ల సోలార్ ప్లాంట్, 100 ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు, నాలుగు వాననీటి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయనున్నారు. దీంతో రైల్వే స్టేషన్లు కేవలం రైళ్ల ఎక్కే, దిగే ప్రదేశాలుగా కాకుండా ప్రజా రవాణా వ్యవస్థల మధ్య సమన్వయ కేంద్రాలుగా రూపుదిద్దుకోనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అమృత్ భారత్ పనులు పూర్తయితే రైల్వే ప్రయాణికులకు ఆధునిక, సౌకర్యవంతమైన, పర్యావరణహిత ప్రయాణ అనుభవం అందనుంది.

# శాసిద్దాం..

(మొదటి పేజీ తరువాయి)




బాధ్యతలను ప్రజలే కేంద్రంగా, మానవత్వమే ప్రథమ ప్రాధాన్యంగా నిర్వహించింది' అని తెలిపారు. ఇందులో భాగంగా స్థిరత్వం, వినూత్నత, సహకారం, సుస్థిరతలను ముఖ్యమైన ప్రాధాన్యతలుగా ఎంచుకున్నట్లు వెల్లడించారు. అంతేకాదు, 'గ్లోబల్ సౌత్ నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలని, భారత్ నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉందని మోదీ ఉద్ఘాటించారు.

"భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత ప్రజల ప్రయోజనాలు, మానవత్వానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే విధానంపై ఆధారపడి ఉంది. స్థిరత్వం, వినూత్నత, సహకారం, సుస్థిరతలే మా ప్రాధాన్యతలు. వీటి ఆధారంగానే బ్రిక్స్ అధ్యక్షతను సాధారణ ప్రజలతో అనుసంధానించేందుకు మేము ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చాం. ఈ ఆలోచనతోనే 350కి పైగా సమావేశాలను నిర్వహించాం, అలాగే దాదాపు 30 నగరాల్లో మీ ప్రతినిధి బృందాలకు స్వాగతం పలికే అవకాశం మాకు లభించింది" అని తెలిపారు. "ఈ రోజు బ్రిక్స్ కూడా తన పరిణతి చెందిన (కమింగ్-ఆఫ్-ఏజ్) స్థితికి చేరుకుంది. గడిచిన 20 ఏళ్లలో ప్రపంచ వేదికపై బ్రిక్స్ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును ఏర్పరచుకుంది. మనం పరస్పరం ఒకరి దృక్పథాలను మరొకరం గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాం. మనం ఎవరికీ వ్యతిరేకం కాదు; అందరినీ కలుపుకుని ముందుకు సాగడమే మన నైజం." అని మోదీ వివరించారు.

# ప్రధాని మోదీ దౌత్య విజయం..

## 'దిల్లీ డిక్లరేషన్'కు బ్రిక్స్ దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం..

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : బ్రిక్స్ సమావేశంలో న్యూ దిల్లీ డిక్లరేషన్ 2026 కు బ్రిక్స్ కూటమిలోని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. బ్రిక్స్ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన భారత్ కు ఇది అతిపెద్ద దౌత్య విజయం అని చెప్పొచ్చు. భారత్ న్యూ దిల్లీ డిక్లరేషన్ కు కూటమిలోని ఏ దేశం కూడా అభ్యంతరం చెప్పకపోవడం విశేషం. ఇది ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. భౌగోళిక రాజకీయ అంశాలపై సభ్య దేశాల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఏకాభిప్రాయం లభించడం భారత్ కు అతిపెద్ద దౌత్య విజయంగా నిలుస్తుందని అన్నారు.



అంతర్జాతీయ విధానాలు, ఆర్థిక సహకారం, శాంతిభద్రతలపై సభ్య దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ నిర్ణయం చాటిచెబుతోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక రెండు రోజుల పాటు జరిగే ఈ 18వ బ్రిక్స్ సమావేశంలో భారత్, రష్యా, చైనా, బ్రెజిల్, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా సహా మొత్తం 21 దేశాలు పాల్గొన్నాయి. అయితే విభేధాలు పక్కన పెట్టి మరీ ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా దేశాలు న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఆమోదం తెలపడం కీలకంగా మారింది.

# పామాయిల్ గెలల దొంగతనాలకు చెక్..

- పోలీసుల కీలక నిర్ణయాలు
- రైతులు, ఫ్యాక్టరీల యాజమాన్యాలు, కలెక్షన్ ఏజెంట్లతో పోలీసుల ప్రత్యేక సమావేశం



దమ్మపేట సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) : ఇటీవల పామాయిల్ గెలల దొంగతనాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వాటికి అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. పామాయిల్ రైతులు, ఫ్యాక్టరీల యాజమాన్యాలు, గెలల సేకరణ ఏజెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి, దమ్మపేట ఎస్సై రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

దమ్మపేట, అశ్వారావుపేట ప్రాంతాల్లోని పామాయిల్ ఫ్యాక్టరీల యాజమాన్య ప్రతినిధులతో పాటు పాకలగూడెం పామాయిల్ గెలల సేకరణ ఏజెంట్ సమావేశంలో పాల్గొన్నారు. రైతుల పంటకు భద్రత కల్పించడంతో పాటు పామాయిల్ గెలల దొంగతనాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ప్రతి రైతుకు కేటాయించిన గుర్తింపు సంఖ్యపై తగిన పరిమితి విధించి, ఇతరులు దుర్వినియోగం చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ గుర్తింపు సంఖ్య వివరాలను ఇతర వ్యక్తులతో పంచుకోకూడదని పోలీసులు స్పష్టం చేశారు.

**ప్రధాన కూడళ్లలో నిఘా కెమెరాలు**

పామాయిల్ గెలల రవాణా జరిగే ప్రధాన కూడళ్ల వద్ద నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

**సమన్వయంతో పనిచేస్తే దొంగతనాలకు అడ్డుకట్ట**

ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ పామాయిల్ గెలల దొంగత నాలను అరికట్టేందుకు రైతులు, ఫ్యాక్టరీల యాజమాన్యాలు, గెలల సేకరణ ఏజెంట్లు, డ్రైవర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ సమావేశంలో తెలంగాణ ఆయిల్‌ఫెడ్ తరఫున నాగబాబు, వెంకటేష్, శంకర్, కార్తీక్‌తో పాటు పాకలగూడెం పామాయిల్ గెలల సేకరణ ఏజెంట్ పద్మరాజు పాల్గొన్నారు.

# సానుకూలతే విజయమంత్రం...

(మొదటి పేజీ తరువాయి)

అనే భావన ప్రయత్నం మొదలయ్యేలోపే మనిషిని వెనక్కి లాగుతుంది. సానుకూల ఆలోచన అంటే సమస్యలు లేవని భావించడం కాదు. సమస్యను గుర్తిస్తూనే.. దానికి పరిష్కారం వెతికే దృక్పథమే పాజిటివ్ థింకింగ్. ఓటమిని అంతిమంగా చూడకుండా.. దానిని మరోసారి ప్రయత్నించడానికి ఒక పాఠంగా తీసుకోవడం కూడా సానుకూల ఆలోచనలో భాగమే.

**కష్టాల్లోనూ ఆశను వెతకాలి**

జీవితంలో ఒత్తిడి, వైఫల్యాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, ఉద్యోగ ఒత్తిడి, పోటీ వంటి ఎన్నో సవాళ్లు ఎదురవుతుంటాయి. ప్రతి సమస్యకు వెంటనే పరిష్కారం లభించకపోవచ్చు. కానీ సమస్యను ఎలా స్వీకరిస్తున్నామన్నది మాత్రం మన చేతుల్లోనే ఉంటుంది.

"ఇది ఎందుకు జరిగింది?" అని పదేపదే ఆలోచించడం కంటే.. "ఇప్పుడేం చేయాలి?" అని ఆలోచించడం మనిషిని ముందుకు నడిపిస్తుంది. ఇదే ప్రతికూల ఆలోచనకు, సానుకూల ఆలోచనకు మధ్య ఉన్న ప్రధాన తేడా.

ఎప్పుడూ ప్రతికూల ఆలోచనల్లోనే మునిగిపోయే వ్యక్తి ఆందోళన, నిరాశ, అసహనం వంటి భావాలకు లోనయ్యే అవకాశం ఉంటుంది. దీనికి భిన్నంగా ఆశావహ దృక్పథం ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచడంలో, సమస్యలను సమర్థంగా పరిష్కరించడంలో, జీవితంపై నమ్మకాన్ని కొనసాగించడంలో సహాయపడుతుంది.

అయితే పాజిటివ్ థింకింగ్ అంటే బాధను దాచిపెట్టడం కాదు. "అన్నీ బాగానే ఉన్నాయి" అంటూ నిజమైన సమస్యలను నిర్లక్ష్యం చేయడం కూడా కాదు. మన భావాలను అంగీకరిస్తూనే.. వాటి నుంచి బయటపడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడమే ఆరోగ్యకరమైన సానుకూల దృక్పథం.

**విజయానికి తొలి మెట్టు**

ప్రపంచంలో విజయం సాధించిన అనేక మంది జీవితాలను పరిశీలిస్తే.. వారి ప్రయాణంలో వైఫల్యాలు, నిరాశలు, విమర్శలు తప్పకుండా కనిపిస్తాయి. కానీ వాటి మధ్యలోనూ లక్ష్యంపై నమ్మకాన్ని కోల్పోకుండా ముందుకు సాగడమే వారిని ప్రత్యేకంగా నిలబెట్టింది.

**పిల్లల్లో చిన్నప్పటి నుంచే..**

పిల్లల ఆలోచనా విధానం రూపుదిద్దుకునే దశలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం. "నీవు చేయలేవు" అనే మాటల కంటే.. "మరోసారి ప్రయత్నించు" అనే ప్రోత్సాహం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. మార్కులు తక్కువ వచ్చినప్పుడు పిల్లలను ఇతరులతో పోల్చడం కంటే.. వారి లోపాలను గుర్తించి మెరుగుపడేలా ప్రోత్సహించడం అవసరం. ఓటమిని అవమానంగా కాకుండా అభ్యాసంగా చూడటం నేర్పితే.. భవిష్యత్తులో వారు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోగలుగుతారు.



# తరాలకు వారధులు...

(మొదటి పేజీ తరువాయి)

మన కుటుంబాల్లో తరాల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడం ఈ రోజు ప్రధాన ఉద్దేశం.

**అనుభవాల విశ్వవిద్యాలయాలు**

తాతయ్య, అమ్మమ్మలు జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చూసినవారు. వారి అనుభవాలు పుస్తకాల్లో దొరకని పాఠాలను నేర్పుతాయి. కష్టాల్లో ఎలా నిలబడాలి.. మనుషులతో ఎలా మెలగాలి.. కుటుంబ విలువలను ఎలా కాపాడుకోవాలి.. ఓటమిని ఎలా స్వీకరించాలి.. విజయాన్ని ఎలా ఆస్వాదించాలి వంటి ఎన్నో విషయాలను వారు తమ జీవితానుభవాల ద్వారా చెబుతారు. వారి మాటల్లో పాఠం ఉంటుంది.. వారి మౌనంలో అనుభవం ఉంటుంది.. వారి ఆశీర్వాదంలో ఆత్మవిశ్వాసం ఉంటుంది.

**మారుతున్న కుటుంబ వ్యవస్థ.. తగ్గుతున్న అనుబంధాలు**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో తాతయ్య, అమ్మమ్మలతో కలిసి పెరిగే అవకాశం పిల్లలకు ఎక్కువగా ఉండేది. కానీ ఆధునిక జీవనశైలి, ఉద్యోగాల కోసం వలసలు, చిన్న కుటుంబాల పెరుగుదలతో ఆ పరిస్థితులు మారిపోయాయి. ఒకే ఇంట్లో ఉన్నా.. ఒకరికొకరు సమయం కేటాయించలేని పరిస్థితి ఏర్పడుతోంది.

మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, డిజిటల్ వినోదం పిల్లల ప్రపంచాన్ని ఆక్రమిస్తున్న వేళ.. తాతయ్య, అమ్మమ్మలతో మాట్లాడే సమయం తగ్గిపోతోంది. దీంతో తరాల మధ్య దూరం పెరిగే ప్రమాదం కనిపిస్తోంది.

**కథల్లో దాగిన విలువలు**

తాతయ్యలు చెప్పే పాత కథలు.. అమ్మమ్మలు చెప్పే జానపద గాథలు కేవలం వినోదం కోసం కాదు. వాటి వెనుక జీవన విలువలు దాగి ఉంటాయి. నిజాయితీ, కష్టపడి పనిచేయడం, ఇతరులను గౌరవించడం, పెద్దలను ఆదరించడం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం వంటి విలువలను పిల్లలకు సహజంగా నేర్పే సాధనంగా అవి పనిచేస్తాయి.

**వారికి కావాల్సింది డబ్బు కాదు.. ఆప్యాయత**

వృద్ధాప్యంలో తాతయ్య, అమ్మమ్మలకు అత్యంత అవసరమైనది ఖరీదైన బహుమతులు కాదు. తమ పిల్లలు, మనవళ్లు తమతో మాట్లాడటం.. తమ మాట వినడం.. తమకు సమయం కేటాయించడం.. తమ ఉనికికి విలువ ఇస్తున్నారని భావించడం. ఒక ఫోన్ కాల్.. ఒక ఆప్యాయమైన పలకరింపు.. కలిసి భోజనం చేయడం.. పాత జ్ఞాపకాలు అడిగి తెలుసుకోవడం.. వారితో కొద్దిసేపు కూర్చోవడం.. ఇవే వారికి ఎంతో విలువైన కానుకలు.

**తరాలకు వారధి.. పెద్దల బంధం**

తాతయ్య, అమ్మమ్మలు కుటుంబ చరిత్రకు జీవంతమైన సాక్ష్యాలు. మన కుటుంబం ఎక్కడి నుంచి వచ్చింది? పూర్వీకులు ఎలా జీవించారు? కుటుంబంలో జరిగిన ముఖ్యమైన సంఘటనలు ఏమిటి? గ్రామం ఎలా ఉండేది? పండుగలు ఎలా జరుపుకునేవారు? వంటి ఎన్నో విషయాలను వారి ద్వారా తెలుసుకోవచ్చు.

అందుకే వారు ఒక తరం నుంచి మరో తరానికి సంస్కృతి, సంప్రదాయాలు, జ్ఞాపకాలు, విలువలను అందించే వారధులు.





# పట్టా మాయ... భూమి కబ్జా....

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తికి మేము ఎప్పుడూ అమ్మలేదు అని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం.

**రాత్రికి రాత్రే మిరప పంట ధ్వంసం లక్ష రూపాయల నష్టం....**

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బాధిత కుటుంబం తమ భూమిలో మిరప మొక్కలు నాటి సాగు చేసుకుంటోంది. అయితే కబ్జాదారుడు కొంతమంది గుండాలను తీసుకువచ్చి రాత్రికి రాత్రే పంటను పూర్తిగా ధ్వంసం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో సుమారు ఒక లక్ష రూపాయల మేర నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రెవెన్యూ రికార్డుల్లో లేని పట్టా....**

ఈ అక్రమ పట్టా ఏ ఆధారాలతో జారీ అయ్యిందని బాధిత కుటుంబం ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేసుకోగా, ఈ పట్టాకు సంబంధించి మా కార్యాలయంలో ఎలాంటి రికార్డులు అందుబాటులో లేవు అని రెవెన్యూ శాఖ తేల్చి చెప్పింది. మా తండ్రి తన పసుపు కుంకుమల కింద నాకు ఈ భూమిని ఇచ్చాడు. 20 ఏళ్లుగా మేమే సాగు చేసుకుంటున్నాము. ఇప్పుడు మా పంటను కూడా ధ్వంసం చేశారు. అక్రమ పట్టాను క్యాన్సల్ చేసి మాకు న్యాయం చేయాలి అని బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేస్తోంది.

చుట్టుపక్కల రైతులు కూడా బాధిత కుటుంబానికి మద్దతుగా నిలుస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి రికార్డుల్లో లేని అక్రమ పట్టాను రద్దు చేసి పంట నష్టపరిహారం ఇప్పించి పేద కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి...

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం అందిస్తే పోలీసులకు ట్రాఫిక్, బందోబస్తు నిర్వహణకు సులభంగా ఉంటుందని పేర్కొన్నారు. నిర్వాహకుల సమస్యలు తెలుసుకునేందుకు స్వయంగా తానే సమీక్ష నిర్వహిస్తున్నానని చెప్పారు. నిర్వాహకులు మండపాలకు అతిథులను ఆహ్వానిస్తే ఆ వివరాలను స్థానిక కమిషనరేట్‌కు అందించాలని విజ్ఞప్తి చేసారు. ఊహించని పరిణామాలు జరిగినప్పుడు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు ఆ సమాచారం ఉపయోగపడుతుందని చెప్పారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మల కుంటలు ఏర్పాటు చేసినట్లే గణేశ్ నిమజ్జనాలకు అనుగుణంగా నిర్మాణ సమయంలోనే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# విద్యుత్ చోరీ నిజమే...

- మీటర్ బైపాస్.. షెడ్‌కు కరెంట్ వినియోగం!
- నేరుగా విద్యుత్ లైన్ నుంచి సరఫరా.. ■ తనిఖీల్లో గుర్తించిన అధికారులు
- అనధికారిక అనుసంధానం తొలగింపు..
- కేసు నమోదుచేసిన విద్యుత్ అధికారులు
- పది రోజుల వినియోగానికి లెక్కలు, నష్టం వసూలు

సింగరేణి (కారేపల్లి), సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) : ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలో అనధికారిక విద్యుత్ వినియోగం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నిర్మాణంలో ఉన్న షెడ్ వద్ద వెల్డింగ్, డ్రిల్లింగ్ యంత్రాలను నడిపేందుకు విద్యుత్ మీటర్ ద్వారా కాకుండా నేరుగా విద్యుత్ లైన్‌కు అనుసంధానం చేసి సరఫరా తీసుకుంటున్నట్లు తనిఖీల్లో గుర్తించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. దీంతో అక్కడ ఏర్పాటు చేసిన అనధికారిక విద్యుత్ అనుసంధానాన్ని తొలగించి, నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.మాజీ ఆర్టీఐ కమిషనర్‌తో పాటు ఆయన సంబంధీకులకు చెందినదిగా పేర్కొంటున్న నిర్మాణ ప్రదేశంలో ఈ విద్యుత్ వినియోగం గుర్తించినట్లు అధికారులు తెలిపారు. నిర్మాణ పనుల్లో ఉపయోగిస్తున్న వెల్డింగ్, డ్రిల్లింగ్ యంత్రాలకు అధికారిక మీటర్ లేకుండా నేరుగా విద్యుత్ సరఫరా తీసుకున్నట్లు తనిఖీల్లో గుర్తించామని విద్యుత్ శాఖ సహాయ విభాగ ఇంజనీర్ తెలిపారు.

**తీగలకు నేరుగా కనెక్షన్.. తనిఖీలతో వెలుగులోకి**

నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన సమయంలో విద్యుత్ మీటర్ లేకుండా నేరుగా విద్యుత్ తీగలకు అనుసంధానం చేసి యంత్రాలను నడుపుతున్నట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. వెంటనే అనధికారికంగా ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలను తొలగించినట్లు పేర్కొన్నారు. అనుమతి లేకుండా విద్యుత్ సరఫరాను వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని, దీనిపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు.

**పది రోజుల వినియోగానికి లెక్కలు.. నష్టం కూడా వసూలు**

నిర్మాణ పనులు సుమారు పది రోజులుగా కొనసాగుతున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్న నేపథ్యంలో, ఆ కాలంలో వినియోగించిన విద్యుత్ పరిమాణాన్ని నిబంధనల ప్రకారం అంచనా వేయనున్నట్లు అధికారులు తెలిపారు. వినియోగించిన విద్యుత్‌కు సంబంధించిన మొత్తంతో పాటు విద్యుత్ శాఖకు జరిగిన నష్టాన్ని కూడా లెక్కించి, నిబంధనల మేరకు సంబంధిత వ్యక్తుల నుంచి వసూలు చేస్తామని స్పష్టం చేశారు.

**లైన్‌మన్ ఫిర్యాదుపైనా చర్యలకు అవకాశం**

తనిఖీల సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బందిపై దురుసుగా వ్యాఖ్యలు చేస్తూ విధులకు ఆటంకం కలిగించారని పేర్కొంటూ సంబంధిత లైన్‌మన్ అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆ ఫిర్యాదుపై నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైతే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. తనిఖీల సమయంలో విద్యుత్ శాఖ సిబ్బందిని, వారిపై దుష్ప్రవర్తన జరిగిందనే ప్రచారంపై విద్యుత్ శాఖ సహాయ విభాగ ఇంజనీర్ స్పందించారు. పోలీసు కేసుకు సంబంధించి విజిలెన్స్ విభాగం ద్వారా ఏవైనా చర్యలు చేపట్టాల్సి వస్తే అది వారి పరిధిలోని అంశమని తెలిపారు.

**అనధికారిక విద్యుత్ వినియోగంపై హెచ్చరిక**

తమ శాఖ పరంగా అనధికారిక విద్యుత్ అనుసంధానాన్ని తొలగించి, నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. విద్యుత్ అవసరాల కోసం తప్పనిసరిగా అధికారిక అనుమతులు తీసుకుని, మీటర్ ద్వారా మాత్రమే విద్యుత్ వినియోగించాలని సూచించారు. అనధికారికంగా విద్యుత్ వినియోగించినట్లు తేలితే నిబంధనల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు.

# దసరా రోడ్డు మున్నూరు కాపు పరపతి సంఘంలో ఆరోగ్య పరీక్షలు



వరంగల్ (పీపుల్స్ డైరీ) : కరీమాబాద్ దసరా రోడ్డు మున్నూరు కాపు పరపతి సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు శనివారం ఆరుషి ఫిజియో, లీ హబ్ సెంటర్ వారు ఉచిత మెగా ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించారు ఇందులో భాగంగా పక్షవాతం,నడుంనొప్పి, మెడ నొప్పి,నరాలు,కండరాలు బలహీనత ఉన్నవారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ శిబిరంలో ఫిజియోథెరపీ వైద్య నిపుణులు డాక్టర్ రాకేష్,డాక్టర్ రోషిణి,డాక్టర్ లయశ్రీ,మెడికల్ సిబ్బంది మణికంఠ,సాంబశివ మున్నూరుకాపు పరపతి సంఘం అధ్యక్షులు బండి కుమార స్వామి,ఉపాధ్యక్షులు బొల్లం ప్రతాప్,ప్రధాన కార్యదర్శి లక్కాకుల శ్యామ్,సహాయ కార్యదర్శి ఆవుల సుధాకర్,కోశాధికారి బండి వీరన్న, సహాయ కోశాధికారి కొమ్మిని రాజేందర్ ఆర్గనైజర్లు బండిమోహన్ విగిలిశెట్టి అనిల్ సంఘ సభ్యులు పల్లం సురేష్ తదితరులు పాల్గొన్నారు

పీపుల్స్ డైరీ
వరంగల్
ఆదివారం, 13 సెప్టెంబరు 2026
సంపుటి : 18, సంచిక : 180


# కులాంతర వివాహం చేసుకున్న ప్రేమజంట ఇంటి కూల్చివేతపై కఠిన చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ ) :** కులాంతర వివాహం చేసుకున్నారనే నెపంతో ఓ ప్రేమజంట నివాసం ఉంటున్న ఇంటిని జెసీబీతో ధ్వంసం చేయడం అత్యంత దారుణమని,ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు.జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం పరిధిలోని రేపల్లె గ్రామానికి చెందిన ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన యువకుడు,బీసీ సామాజిక వర్గానికి చెందిన యువతి ప్రేమించుకొని కులాంతర వివాహం చేసుకున్నారని, దీనిని జీర్ణించుకోలేని కొంతమంది వ్యక్తులు వారు నివసిస్తున్న ఇంటిని జెసీబీతో కూల్చివేశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రకారం ప్రతి వయోజనుడికి నచ్చిన వ్యక్తిని వివాహం చేసుకుని స్వేచ్ఛగా జీవించే హక్కు ఉంది. కులం పేరుతో ఇలాంటి దాడులకు పాల్పడటం రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాలు చేసుకునే జంటలకు సమాజం మరియు ప్రభుత్వం రక్షణ కల్పించి, వారు గౌరవంగా జీవించే వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. ఇంటిని కూల్చివేసిన వ్యక్తులు, దానికి జెసీబీని అందించిన వారు ఈ ఘటన వెనుక ఉన్న సూత్రధారులపై శాఖాపరమైన, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.ఇలాంటి వివక్ష పూరిత ఘటనలు



పునరావృతం కాకుండా యంత్రాంగం గట్టి చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ తరపున ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# హనుమకొండ జిల్లా రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల సాధనతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించే లక్ష్యంతో ఈ కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రతినిధులు తెలిపారు.

**నూతన జిల్లా కార్యవర్గ వివరాలు:**

గౌరవ అధ్యక్షుడుగా గురిజాల తిరుపతి,ఉపాధ్యక్షురాలుగా తాల్లపల్లి పావని,జనరల్ సెక్రెటరీలుగా చిట్టంపల్లి కుమారస్వామి, ఎస్.సతీష్,జాయింట్



సెక్రెటరీలుగా నాగార్జున,కండె స్వామి ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా సీహెచ్.చక్రపాణి,మేకల రజిత, కోశాధికారులుగా ఇంతియాజ్, వి.రమదాన్,సోషల్ మీడియా బాధ్యులుగా టి.మమత,ఎస్.రాజు, మధుకర్,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సత్యం యాదవ్, ప్రవీణ్, రాంబాబు,శేస.రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యల పరిష్కారా నికి, వారి హక్కుల రక్షణకు ఐక్యంగా,సమష్టిగా కృషి చేస్తామని నూతన కమిటీ ప్రతినిధులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు

# వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**హుజురాబాద్ ఏసీపీ మాధవి**

**సైదాపూర్ సెప్టెంబర్ 12 :( పీపుల్స్ డైరీ ) :** వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలని హుజురాబాద్ ఏసీపీ వి.మాధవి సూచించారు. సైదాపూర్ శని వారం రోజున మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ, మండపం ఏర్పాటు చేసే ముందు పోలీస్ శాఖ అధికారిక పోర్టల్ లో నిర్వాహకులు, విగ్రహం, ఊరేగింపు మార్గం, నిమజ్జనం తదితర వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.మండపాల వద్ద విద్యుత్, అగ్నిప్రమాదాల నివారణకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, స్వచ్ఛంద సేవకులను నియమించాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్ల వినియోగం పూర్తిగా నివారించాలని తెలిపారు. మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం, ప్రమాదకర విన్యాసాలు చేయడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం వంటి చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు. నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలు, నిర్దేశిత మార్గం, సమయం, నిమజ్జన ప్రదేశాన్ని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు, మత విద్వేషాలకు దారితీసే లేదా అభ్యం తరకరమైన పోస్టులు, వీడియోలను ప్రచారం చేయరాదని సూచించారు.ఈ సమావేశంలో



హుజురాబాద్ రూరల్ సీఐ వి. శ్రీనివాస్, ఎస్ ఐ కొప్పుల స్వాతి, ఎ ఎస్ ఐ సంపత్ రెడ్డి పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,**

**జయశంకర్ భూపాలపల్లి సెప్టెంబర్ 12 పీపుల్స్ డైరీ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా, సురక్షితంగా మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖ సూచించిన నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సూచించారు.

**గణేష్ ఉత్సవ నిర్వాహకులు పాటించాల్సిన ముఖ్య సూచనలు**

గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపనకు పోలీస్ క్లియరెన్స్ కోసం పూర్తిగా నింపిన ఇంటిమేషన్ ఫారంను తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. ప్రతిష్ఠాపన స్థలం, తేదీతో పాటు నిమజ్జన ఊరేగింపు తేదీ, సమయం, మార్గం, నిమజ్జన ప్రదేశం వివరాలను స్పష్టంగా పేర్కొనాలి. విగ్రహ ప్రతిష్ఠాపన స్థల యజమాని నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ ఓ సి) తప్పనిసరిగా పొందాలి. ప్రైవేట్ లేదా ప్రభుత్వ స్థలం అయినా ఈ నిబంధన వర్తిస్తుంది. ట్రాఫిక్‌కు అంతరాయం కలగని, ప్రజా శాంతిభద్రతలకు ఎలాంటి ముప్పు లేని ప్రదేశాల్లోనే విగ్రహాలను ప్రతిష్ఠించాలి. వివాదాస్పద ప్రదేశాల్లో విగ్రహ ప్రతిష్ఠాపనకు పోలీస్ క్లియరెన్స్ ఇవ్వబడదు. గణేష్



మండపాల్లో అనధికారిక విద్యుత్ కనెక్షన్లు వినియోగించరాదు. విద్యుత్ సరఫరా కోసం టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ ద్వారా అధీకృత విద్యుత్ కనెక్షన్ పొందాలి. సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని ఇంటిమేషన్ ఫారంతో పాటు సమర్పించాలి. లౌడ్‌స్పీకర్ల వినియోగాన్ని 2 బాక్స్ టైప్ స్పీకర్లకు మాత్రమే పరిమితం చేయాలి. డీజేలకు అనుమతి లేదు. రాత్రి 10:00 గంటల నుంచి ఉదయం 6:00 గంటల వరకు లౌడ్‌స్పీకర్లు లేదా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లను వినియోగించరాదు. ఇంటిమేషన్ ఫారంతో పాటు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత గడువులోపు తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. పోలీస్ క్లియరెన్స్‌లో పేర్కొన్న నిబంధనలు, నిమజ్జన మార్గం, సమయాలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలి. ప్రతి గణేష్ మండపం వద్ద సీసీ కెమెరాలు, వీడియో కెమెరాలు ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా చూడాలి. ఉత్సవాల సందర్భంగా అసభ్యకర నృత్యాలు, అభ్యంతరకర పాటలు లేదా కార్యక్రమాలు నిర్వహించరాదు. భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలి. ప్రతి గణేష్ మండపం వద్ద సైబర్ అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేసి, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల భద్రత, ఓ టి పి లు, పిన్ లు, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోకపోవడం, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండటం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

**ప్రజలకు పోలీస్ శాఖ విజ్ఞప్తి....**

గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా, సురక్షితంగా, సామరస్యపూర్వకంగా నిర్వహించేందుకు ఉత్సవ నిర్వాహకులు, స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు, శాంతి కమిటీ సభ్యులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా పోలీస్ శాఖ కోరింది. ప్రజా శాంతిభద్రతలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, భక్తుల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పోలీస్ శాఖ జారీ చేసిన నిబంధనలు, సూచనలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేసింది.

# రెండో విడత దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

- నిధులు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు
- రిలే దీక్ష ప్రారంభించిన తెలంగాణ రక్షణ సేన నాయకుడు బండి అశోక్‌కుమార్

**హుజూరాబాద్, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ):** రెండో విడత దళిత బంధు నిధులను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ రక్షణ సేన నాయకుడు బండి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. నిధుల విడుదలలో జాప్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం శనివారం రెండో విడత దళిత బంధు నిధుల కోసం రిలే దీక్షను అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత బంధు పథకాన్ని హుజూరాబాద్ నుంచి పైలట్ ప్రాజెక్టుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిందని గుర్తు చేశారు. అయితే రెండో విడత నిధుల విషయంలో నియోజకవర్గ లబ్ధిదారులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి వెంటనే నిధులు మంజూరు చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దళితుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి నిజంగా దళితులపై ప్రేమ ఉంటే రిలే దీక్ష శిబిరానికి వచ్చి తమ ఆందోళనకు మద్దతు ఇవ్వాలని అశోక్‌కుమార్ కోరారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌బాబు గతంలో చేసిన వ్యాఖ్యల ప్రకారం రెండో విడత నిధులు ఎక్కడికీ వెళ్లలేదని చెబుతున్నారని, అలాంటప్పుడు లబ్ధిదారుల ఖాతాల్లో ఎందుకు జమ చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్,



బీఆర్ఎస్ ప్రభుత్వాలు దళితులను మోసం చేయడం తప్ప వారికి న్యాయం చేయలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలని, లేకపోతే ఆందోళనను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు బుర్ర నటరాజ్, సురేష్, సంతోష్, సల్మా, రాజకుమార్‌తో పాటు సుమారు 200 మంది దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చిన్నారి హర్షకు సీఎం సహాయ నిధి అండ

**బాలుడి వైద్య చికిత్సకు రూ.3 లక్షల ఎల్ఓసీ మంజూరు**



**సింగరేణి (కారేపల్లి), సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ):** ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన అజ్మీర సాయికుమార్--మౌనిక దంపతుల కుమారుడు హర్ష జన్మించిన నాటి నుంచి గుండెకు రంధ్రం (హార్ట్ హోల్) సమస్యతో బాధపడుతున్నాడు. వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం సంప్రదించగా, వైద్య చికిత్సకు సుమారు రూ.3 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ విషయాన్ని ఉసిరికాయలపల్లి గ్రామ సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి- రాజు దృష్టికి తీసుకురాగా, ఆమె వెంటనే వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను సంప్రదించారు. స్పందించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా చిన్నారి హర్ష వైద్య చికిత్స కోసం రూ.3 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.చిన్నారి వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందేలా చొరవ చూపిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి-రాజు, ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో ఉన్న తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

**మంత్రాల నేపంతో నే అని అనుమానం-చాతిపై కత్తిపోటు**



**ఆళ్ళపల్లి సెప్టెంబర్ 12(పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని మర్కోడు గ్రామ శివారులో శనివారం ఉదయం జల్లేరు వాగు ఒడ్డున ఒక మృతదేహం కనిపించడంతో స్థానికులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించారు. వివరాల్లోకి వెళితే మర్కోడు గ్రామపంచాయతీ సుద్దరేవు గ్రామానికి చెందిన పూణేమ్ రామ్ నారాయణ (50) మర్కోడు జల్లేరు వాగు ఒడ్డున మృగదేహంగా కనిపించాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రామ్ నారాయణ వలస గుత్తి కోయ తెగకు కు చెందిన వ్యక్తి గత నాలుగు సంవత్సరాల క్రితం సుద్దరేవు గ్రామానికి వచ్చి ఇక్కడే నివసిస్తున్నాడు. భూతాలు పట్టిన వారికి, అనారోగ్యంగా ఉన్నవారికి మంత్రాలతో నాటు మందులతో పూజలు చేసి నయం చేస్తాడని గ్రామస్తులు తెలిపారు. అయితే మృతుడి ఛాతిపై కత్తితో దాడి చేసినట్లు ఆనవాళ్లు కనపడటంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ఈ ఘటనపై స్థానిక ఎస్సై సోమేశ్వర్ మాట్లాడుతూ... మృతుడి చాతి పై కత్తితో దాడి చేసినట్టు ప్రాథమికంగా కనిపిస్తుందని తెలిపారు. హత్య చేసి ఉంటారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మృతికి గల అసలు కారణం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడవుతాయని ఎస్సై సోమేశ్వర్ తెలిపారు.

# హుస్నాబాద్ పట్టణంలో వన మహోత్సవం



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 12 :** ఈరోజు హుస్నాబాద్ పట్టణంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 18,20 వ వార్డ్ లలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ వైస్ చైర్పర్సన్ శ్రీమతి చిత్తారి పద్మ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది.వైస్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనం పెంపొందించడంతో పాటు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయవచ్చని,ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై మొక్కలను నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు వాల సుప్రజ ,శోభన్ బాబు , మున్సిపల్ అధికారులు బాల ఎల్లం, ఇంచార్జ్ వార్డ్ ఆఫీసర్లు శివ కుమార్,సాగర్, మెప్మా ఆర్ పి లు, వార్డ్ ప్రజలు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# కనకవ్వకు “పొన్నం సత్తయ్య” గౌడ్ పురస్కారం

**మట్టిపాటకు దక్కిన గౌరవమని కళాకారుల హర్షం**



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 12 :** ప్రముఖ జానపద గాయని గొట్టే కనకవ్వను పొన్నం సత్తయ్య గౌడ్ స్మారక జీవన సాఫల్య పురస్కారానికి ఎంపిక చేయడం మట్టిపాటకు దక్కిన అరుదైన గౌరవమని జన జాగృతి కళా సమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ పేరిట ఏటేటా అందించే జీవన సాఫల్య పురస్కారానికి 2026 సంవత్సరానికి గాను హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన ప్రసిద్ధ జానపద గాయని కనకవ్వ ఎంపికైంది. ఆదివారం నాడు రవీంద్ర భారతి వేదిక మీద ప్రముఖ రాజకీయ నాయకుల చేతులమీదుగా కనుకవ్వ పురస్కారం అందుకోనున్నారు.కాగా ఈ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా హుస్నాబాద్ కళాకారులుయూ ముక్కెర సంపత్ కుమార్ తో పాటు తిప్పర్తి శ్రీనివాసులు, గడిపే బాలయ్యలు కనకవ్వకు శుభాకాంక్షలు, ట్రస్ట్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం డైరెక్టర్ మూల రాము గౌడకు డాక్టరేట్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ )** : ముల్కనూర్ గ్రామానికి చెందిన మూల ప్రభాకర్ -- వజ్రమ్మ దంపతుల మూడవ కుమారుడు మూల రాము గౌడ్ అస్సాం రాష్ట్రంలోని ప్రముఖ కేంద్రీయ సాంకేతిక విశ్వవిద్యాలయం నిట్ సిల్చర్ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో "హ్యూమన్ ఆక్టివిటీ రికగ్నిషన్ యూసింగ్ డీప్ లెర్నింగ్ మోడల్ " అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్‌ను అందుకున్నారు.డా. అష్రఫ్ హుస్సేన్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసిన రాము గౌడ్, తన పరిశోధనలో భాగంగా మూడు అంతర్జాతీయ జర్నల్ పత్రాలు,రెండు అంతర్జాతీయ కాన్ఫరెన్స్ పత్రాలను ప్రచురించారు.మూల రాము గౌడ్ తన ప్రాథమిక విద్యను ముల్కనూర్ శ్రీ సరస్వతీ శిశుమందిర్లో, ఇంటర్మీడియట్ విద్యను ఎస్ఆర్ టి జూనియర్ కళాశాలలో, బీటెక్‌ను రామప్ప ఇంజినీరింగ్ కళాశాలలో, ఎంటెక్‌ను ఎస్ ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో పూర్తి చేశారు. ప్రస్తుతం సుమతి రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్లో సహాయ ఆచార్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే, ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం కార్యవర్గ సభ్యుడిగా కూడా ఆయన సేవలందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన రాము గౌడ్ ప్రతిభ, పట్టుదలతో ఉన్నత విద్యలో డాక్టరేట్ సాధించడం పట్ల ప్రజా గ్రంథాలయం చైర్మన్ వంగా రవీందర్ గౌడ్, గొల్లపల్లి లక్ష్మయ్య పల్లా ప్రమోద్ రెడ్డి డాక్టర్ యదలాపురం తిరుపతి తాళ్ల వీరేశం మాడుగుల కొమురయ్య గన్ను కృష్ణమూర్తి గన్ను శ్రీనివాస్ దారుణ శ్రీనివాస్ మరియు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు

# వెన్నంపల్లి సహకార సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**చైర్మన్‌గా పంతంగి రవీందర్ గౌడ్.. పాలకవర్గ సభ్యుల చే ప్రమాణ స్వీకారం**



**సైదాపూర్ సెప్టెంబర్ 12 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి సహకార సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. నూతన చైర్మన్‌గా ఎన్నికైన పంతంగి రవీందర్ గౌడ్ తో పాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పంతంగి రవీందర్, నూతన పాలకవర్గ సభ్యులు బిస నర్సయ్య, నారగొని బాపన్న, మోలుగురి లక్మి, బండి సరోజ, సముద్రాల తిరుపతి,పసికే కవిత, ఆవునూరి పాపయ్య, పెసరూ తిరుపతి, కౌడగాని కిషన్ రావు, ఎండి దస్తగిరి పాషా, గంగిళ్ళ రామిరెడ్డి ఆవుల శ్రీనివాస్ చేత ప్రమాణ చేయించారు అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. సహకార సంఘం అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం సిబ్బంది, నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో బ్రీజా కారు బీభత్సం

**బైక్‌ను ఢీకొని ఇద్దరికి గాయాలు.. మరో కారును ఢీకొన్న వైనం**




**మేడ్చల్ సెప్టెంబర్ 12(పీపుల్స్ డైరీ):-** మద్యం మత్తులో కారు నడుపుతూ ఓ వ్యక్తి వరుస ప్రమాదాలకు కారణమైన ఘటన మేడ్చల్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. కిష్టాపూర్ నుంచి మేడ్చల్ వైపు ౧+ 08 చీ 8752 నంబర్ గల బ్రీజా కారులో వెళ్తున్న ధీరజ్ సింగ్.. మజీద్‌పూర్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. అంతకుముందు మరో షిఫ్ట్ డిజైర్ కారును కూడా ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న రాకేష్ (30)కు కాలికి తీవ్ర గాయం కాగా, నవీన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉండి నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్లు స్థానికులు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాల్సి ఉంది.

# సుతరిగూడ వద్ద విషాదం..

**ఆటో నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి**



**మేడ్చల్ సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుతరిగూడ వద్ద విషాద ఘటన చోటుచేసుకుంది. ఆటోలో ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలతో మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. గండిమైసమ్మ నుంచి మేడ్చల్ చెక్‌పోస్ట్ వైపు ఆటోలో వెనుక కూర్చొని ప్రయాణిస్తున్న సమయంలో వ్యక్తి ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదు. మృతుడిని ఎవరైనా గుర్తుపడితే వెంటనే మేడ్చల్ పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గొప్ప శిల్పి ఎల్కపెల్లి బుచ్చిరాజు మరణం సమాజానికి అత్యంత తీరనిలోటు

- **నిరుపేద కళాకారుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.**
- **హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 12**
- **సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్.**

హుస్నాబాద్ పట్టణం 9వార్డులో నిరుపేద మాదిగ కులంలో పుట్టి చిన్నతన నుండి తన తండ్రి ఎల్కపెల్లి మైసయ్య చేసిన కుల వృత్తిని జీవనాధారంగా ఎంచుకున్న బుచ్చి రాజు కళారంగంపై మక్కువతో అద్భుతమైన చిత్రాలు గీస్తు అంబేద్కర్, స్వామి వివేకానంద, మహాత్మాగాంధీ తో పాటు అమరులైన అనేక మంది జాతీయ నాయకులు మాజీ ప్రజా విగ్రహాలను తయారు చేస్తు వచ్చిన కొద్ది పాటిఆదాయంతోకుటుంబాన్ని పోషించుకునే ఎల్కపెల్లి బుచ్చిరాజు గత కొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతు వరంగల్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. శనివారం నాడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ ఎల్కపెల్లి బుచ్చిరాజు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ నిరుపేద శిల్ప కళాకారుడైన ఎల్కపెల్లి బుచ్చిరాజు కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదుకోవాలని కోరుతూ కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.



# కార్మికులు,పెయింటర్లకు నూతన కమిటీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

- **జమ్మికుంట పెయింటర్ అసోసియేషన్ నూతన అధ్యకులు మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్**



**జమ్మికుంట సెప్టెంబర్ 12పీపుల్స్ డైరీ :** జమ్మికుంట పట్టణ పెయింటర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించుకుని ఏకగ్రీవంగా అధ్యక్షులు చొల్లెటి శ్యామ్ ఉపాధ్యక్షులు పొడేటి మొగిలి గౌరవ అధ్యక్షులు జక్కె రవీందర్ తో పాటు ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో పెయింటింగ్, పుట్టి, సీలింగ్ తదితర నిర్మాణ రంగాలకు సంబంధించిన పనులు చేసే కార్మికులు, పెయింటర్లకు నూతన కమిటీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు కమిటీ సభ్యులందరూ ఐక్యతతో పనిచేస్తూ,పెయింటర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు పట్టణ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు పెయిం టర్లకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురండి భవన నిర్మాణం, పెయింటింగ్ పనుల్లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు,లేబర్ కార్డులు,హెల్త్ కార్డులు తదితర ప్రయో జనాలు అర్హులైన ప్రతి కార్మికుడికి అందేలా అవసరమైన సహకారం అందిస్తాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జక్కె ప్రభాకర్, చరణ్, నర్సయ్య యాదగిరి, జమీర్, జానీ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

- **గురువుల చేతుల్లోనే సమాజ భవితవ్యం**
- **18 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**హుజూరాబాద్, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. శుక్రవారం హుజూరాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. వారి సేవలను గుర్తించి గౌరవించడం సమాజ బాధ్యతగా పేర్కొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెంచాలి**

ఎంపీడీవో తూర్పాటి సునీత మాట్లాడుతూ ఉపాధ్యాయుల గొప్పతనాన్ని గుర్తించిన సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. హుజూరాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఇందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. ఈ ఏడాది మండలంలోని వివిధ కాంప్లెక్స్‌లకు చెందిన 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించినట్లు వెల్లడించారు.

**ఉత్తమ సేవలకు ఘన గౌరవం**

కార్యక్రమంలో వివిధ కాంప్లెక్స్‌లకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దేవరం శోభారాణి, అనురాధ, శ్రీభవాని, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పోలంపల్లి ఆదర్శ్‌రెడ్డి, అజ్మీరా రవినాయక్, చక్రధర్, భాగ్యరేఖ, కొండి రవీందర్, కొంపల్లి సంజీవ్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్ ను విజయవంతం చేయాలి

- **ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా 9 సేవా కార్యక్రమాలు**

**శంకరపట్నం సెప్టెంబర్ :12 పీపుల్స్ డైరీ :** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 25 సంవత్సరాల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకొని, ఆయన జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా 9 సేవా కార్యక్రమాలకు పార్టీ పిలుపునిచ్చింది .ఈ కార్యక్రమాల నిర్వహణపై శంకరపట్నం మండలంలోని లక్ష్మీప్రసన్న గార్డెన్ లో సేవా సంకల్ప్ అభియాన్ మండల కార్యశాల మండల పార్టీ అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు కనమల్ల గణపతి హాజరై, సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా చేపట్టాల్సిన 9 సేవా కార్యక్రమాల ఉద్దేశ్యం, ప్రాధాన్యతను వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతి కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు సమన్వయంతో విజయవ ంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, వంకాయగూడెం సర్పంచ్ వెన్నెం మల్లేష్, నాయకులు దొంగల రాములు, దాసారపు నరేందర్, నిమ్మశెట్టి సంపత్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, మందాడి జగ్గారెడ్డి, బోడ తిరుపతి రెడ్డి, బొజ్జ సాయిప్రకాష్, చుక్కల శ్రీకాంత్, బిజిలి సారయ్య, కునారపు శ్రీనాథ్, గుర్రం శ్రీనివాస్, పంజాల అనీల్, పోతునూరి రాజు, వడ్లకొండ రాజేందర్, దాసారపు సంపత్, గూళ్ళ రాజు, మెడిశెట్టి రాజేష్, తిరుపతి రావు, నూనె శ్రీనివాస్ లతోపాటి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# చిగురుమామిడి పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చిట్టుమల్ల రవీందర్

- **చైర్మన్ తోపాటు 12మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించిన అధికారులు..**
- **శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మండల అధ్యక్షుడు అందే సురేష్..**



**చిగురుమామిడి,సెప్టెంబర్ 12(పీపుల్స్ డైరీ) :** చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)నూతన చైర్మన్‌గా చిట్టుమల్ల రవీందర్ శనివారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు.సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో అధికారులు ఆయనతో పాటు 12మంది నూతన డైరెక్టర్లతో అధికారికంగా ప్రమాణ-స్వీకారం చేయించారు.చైర్మన్ రవీందర్‌తోపాటు ప్రమాణ-స్వీకారం చేసిన వారిలో డైరెక్టర్లు చాడ మహిపాల్ రెడ్డి,పోటు మల్లారెడ్డి,చిట్యాల బాల్ రేడ్డి,పచ్చిమట్ల లక్ష్మీ, కూతాటి తిరుపతి,శ్రీరామోజు రాజకుమార్,చింతపుల సాయన్న,కనగడ్ల శ్రీనివాస్, మక్రి శ్రీనివాస్, బెజ్జంకి భాగ్య, పిల్లి కొమురయ్య,బొమ్మగాని పరుశురాములు ఉన్నారు.ప్రమాణస్వీకార మహోత్సవం అనంతరం సింగిల్ విండో కార్యాలయంలో నూతన పాలకవర్గానికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్,స్థానిక సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్ హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చింతపుల నరేందర్,అల్లెపు సంపత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు బదుకోలు దేవేందర్ రెడ్డి,సాంబారి బాబు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,గుళ్ళ రాజు,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,పూదరి వేణు,ఎనగందుల లక్ష్మణ్,మాచమల్ల రమణయ్య, బోయిని నరేష్,గట్టు ప్రశాంత్,సోషల్ మీడియా మండల కన్వీనర్ జిల్లేల రమేష్, పోతర్ల శివాంజనేయులు,గంగిపెల్లి సురేష్,ఎలగందుల శివకుమార్ తోపాటు పలువురు సహకార సంఘ ప్రతినిధులు,రైతులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
వరంగల్
ఆదివారం, 13 సెప్టెంబరు 2026
సంపుటి : 18, సంచిక : 180


# గ్లోబల్ డిజైన్.. లోకల్ టచ్! భారతీయ ఇళ్లకు కొత్త కళ

- విదేశీ డిజైన్లను గుడ్డిగా అనుకరించడం లేదు
- గ్లోబల్ ట్రెండ్లకు భారతీయతను జోడిస్తున్న వైనం
- అందంతో పాటు సౌకర్యానికే ఇప్పుడు పెద్దపీట
- చేతివృత్తులు, సంప్రదాయ వస్తువులకు పెరుగుతున్న ఆదరణ
- వ్యక్తిత్వానికి అద్దం పట్టేలా ఇంటి అలంకరణ



భారతీయ గృహాల అలంకరణలో సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. ఒకప్పుడు విదేశీ డిజైన్లను గుడ్డిగా అనుకరించే ధోరణికి భిన్నంగా, ఇప్పుడు గ్లోబల్ స్టైల్స్‌ను మన అవసరాలకు, సంస్కృతికి, వాతావరణానికి తగినట్లుగా మార్చుకుంటున్నారు. కేవలం ఫ్యాషన్‌ను అనుసరించకుండా, తమ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా, సౌకర్యవంతంగా ఉండేలా ఇళ్లను తీర్చిదిద్దుతున్నారు. దీనినే నిపుణులు 'థాట్‌ఫుల్లీ హైబ్రిడ్ హోమ్' అని పిలుస్తున్నారు.

### సౌకర్యానికే మొదటి ప్రాధాన్యం

ప్రస్తుతం ఇంటి అలంకరణలో కేవలం అందంగా కనిపించడం కంటే, సౌకర్యవంతంగా జీవించడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. జపనీస్, స్కాండినేవియన్ డిజైన్ల నుంచి స్ఫూర్తి పొంది, తక్కువ ఫర్నిచర్‌తో విశాలంగా కనిపించేలా, స్టోరేజ్‌కు ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారు. ప్రముఖ ప్రొడక్ట్ డిజైనర్ అనన్య గురు చెప్పినట్లు, "భారతీయులు గ్లోబల్ ఆలోచనలను స్వీకరిస్తున్నారు, కానీ ఊహించినట్లుగా కాదు. స్టైల్స్‌ను కాపీ చేయకుండా, వాటిలోని సూత్రాలను మాత్రమే తమ జీవనశైలికి అనుగుణంగా మార్చుకుంటున్నారు."

### తిరిగి ప్రకృతిలోకి.. కొత్తతరం లగ్జరీ

ఇంట్లోకి ప్రకృతిని ఆహ్వానించడం ఇప్పుడు ఒక ముఖ్యమైన ట్రెండ్‌గా మారింది. ఇండోర్ ప్లాంట్స్, సహజమైన రంగులు, సహజసిద్ధమైన వెలుతురుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది మన పాతకాలపు వాకిళ్లు, పెరళ్లతో కూడిన నిర్మాణ శైలిని ఆధునిక పద్ధతిలో గుర్తుచేస్తోంది. అదే సమయంలో, లగ్జరీకి అర్థం కూడా మారుతోంది. ఆర్భాటంగా కాకుండా, నాణ్యమైన, ఎక్కువ కాలం మన్నే కొద్దిపాటి వస్తువులతో ఇంటిని కళాత్మకంగా తీర్చిదిద్దడమే 'కొత్తతరం లగ్జరీ' అని డిజైనర్ అభయే గుప్తా వివరిస్తున్నారు.

### గ్లోబల్-లోకల్ మేళవింపు

ఆధునిక ఫర్నిచర్ పక్కన మన సంప్రదాయ లోహపు కళాకృతులు, కుటుంబ వారసత్వంగా వస్తున్న వస్తువులు, చేనేత వస్త్రాలు అమర్చడం ఈ హైబ్రిడ్ స్టైల్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. దీనివల్ల ఇల్లు కేవలం అలంకరించినట్లు కాకుండా, యజమాని వ్యక్తిత్వానికి, వారి కథకు అద్దం పట్టేలా ఉంటోంది. విదేశీ పర్యటనల్లో కొన్న వస్తువులు, స్థానిక కళాకారుల నుంచి సేకరించిన కళాఖండాలు అన్నీ కలిసి ఇంటికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును ఇస్తున్నాయి. మొత్తం మీద, భారతీయ ఇళ్ల డిజైనింగ్ ఇప్పుడు అనుకరణ నుంచి సృజనాత్మకత వైపు మళ్లింది. గ్లోబల్ ట్రెండ్స్ నుంచి స్ఫూర్తి పొందుతూనే, మనదైన ముద్రను స్పష్టంగా చూపిస్తోంది. ఇది ఇంటిని కేవలం నివాసయోగ్యమైన ప్రదేశంగా కాకుండా, యజమానుల కథను చెప్పే ఒక ప్రత్యేక ప్రపంచంగా మారుస్తోంది.

# బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నాలను సహించం

- రెడ్డి జాగృతిపై టిఆర్పీ ఫిర్యాదు....
- రెడ్డి జాగృతి పై సమగ్ర విచారణ జరపి సంస్థను రద్దు చేయాలని టిఆర్పీ డిమాండ్...
- అన్ని శాఖలలో పోస్టింగ్లు అగ్రవర్ణాలకే పెద్దపీట....
- బీసీ ఉద్యోగులను అగ్రవర్ణ ప్రభుత్వాలు అనగదొక్కుతున్నారని ఆరోపణ....
- బహుజనుల హక్కులకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించిన....
- రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా....



**కరీంనగర్: సెప్టెంబర్ 12 పీపుల్స్ డైరీ :** తెలంగాణలో బీసీల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ--సామాజిక అవకాశాలకు భంగం కలిగించేలా ఏ సంస్థ వ్యవహరించినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ చూస్తూ ఊరుకోదని పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా స్పష్టం చేశారు. రాష్ట్ర పార్టీ కార్యాలయం ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లాలో ఉన్న టిఆర్పీ నాయకత్వంతో కలిసి 'రెడ్డి జాగృతి' సంస్థ కార్యకలాపాలపై కరీంనగర్ టౌన్ ఏసీపీ గారికి ఫిర్యాదు చేసి, అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల్ పాషా మాట్లాడుతూ, కుల సంఘాల పేరుతో సమాజంలో విభజనలకు దారితీసే విధంగా, బీసీల హక్కులకు మరియు సామాజిక న్యాయానికి విఘాతం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం సమగ్రంగా పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక వర్గం ప్రయోజనాల కోసం ఇతర బహుజన వర్గాల హక్కులను, అవకాశాలను ప్రశ్నించే పరిస్థితి రావడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు సహా అన్ని అణగారిన వర్గాలు సమాన హక్కులు, సమాన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం పోరాడుతున్నా యని తెలిపారు. సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఈ పోరాటాన్ని బలహీనపరిచే ఏ ప్రయత్నాన్నైనా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజాస్వామ్య పద్ధతుల్లో తీవ్రంగా ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు. అగ్రవర్ణాల ప్రభుత్వంలో బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటి వర్గాల ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అన్ని ప్రభుత్వ శాఖలలో అగ్రవర్ణ ఉద్యోగులకే ల్యాండ్ ఆర్డర్ పోస్టింగ్లు ఇస్తూ వారికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. బీసీ ఉద్యోగులను అనగదొక్కుతున్నా రని, ఇదే గనక కొనసాగితే బీసీ ఉద్యోగుల పట్ల కూడా తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాడుతదని స్పష్టం చేశారు. 'రెడ్డి జాగృతి' సంస్థకు సంబంధించి బీసీల హక్కులకు విఘాతం కలిగించేలా లేదా సమాజంలో విద్వేషాలు, అలజడులకు దారితీసేలా ఏవైనా కార్యకలాపాలు జరుగుతున్నాయా అనే అంశంపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని అఖిల్ పాషా కోరారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు ఉన్నట్లు విచారణలో తేలితే సంబంధిత సంస్థపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, జిల్లా మహిళా అధ్యక్షురాలు రాచురి అరుణ, కార్యదర్శి ఇశ్రత్ శావాలి, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి మహబూబ్ అలీ, యూత్ జిల్లా అధ్యక్షుడు రాకేష్, జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి అంకుష్ శావాలి, నాయకులు గుండోజు సాధనందం, కోరేపు గంగ, ధర్మారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బండి రమేష్ చొరవతో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు

### సీఎం రేవంత్ రెడ్డి గారి సహకారం



**కూకట్పల్లి: సెప్టెంబర్ 12 :** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు లబ్ధిదారులు కూకట్పల్లి శ్రీ హేమదుర్గ భవన్‌లోని శ్రీ బండి రమేష్ కార్యాలయాన్ని సంప్రదించి, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరారు లబ్ధిదారుల విజ్ఞప్తిని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా శ్రీ బండి రమేష్ చొరవ తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, బండి రమేష్ కృషి ఫలితంగా మొత్తం రూ. 3,32,500/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. శనివారం శ్రీ హేమదుర్గ భవన్‌లోని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు.

### చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాలు:

1. పొట్టేటి గౌతమి, కేర్ ఆఫ్ పొట్టేటి రవీందర్ --- రూ. 60,000/- 2. గౌసియా బేగం, డాటర్ ఆఫ్ మొహమ్మద్ దస్తగిరి --- రూ. 50,000/- 3. తమ్మిరి కృష్ణవేణి, కేర్ ఆఫ్ రామాచారి --- రూ. 60,000/-4. దేవుళ్ల నీలం రాజు, సన్నాఫ్ దేవుళ్ల ప్రకాష్ --- రూ. 60,000/-5. కడిపప్పుల్ ఫ్రాన్సిస్, సన్నాఫ్ వెంకట రత్నం --- రూ. 42,500/- 6. మండల చంద్రకళ, కేర్ ఆఫ్ రామిరెడ్డి --- రూ. 60,000/- ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన శ్రీ బండి రమేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నాగార్జున, శివ చౌదరి, నలినీకాంత్, వరుణ్, జహంగీర్, సజ్జన్, సంధ్య, జోజమ్మ, కల్పన, రజిని, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో ఘనంగా చెస్ టోర్నమెంట్ నిర్వహణ



వికారాబాద్ జిల్లా బోర్న్ టూ సర్వ్ గ్రూప్ ఫౌండర్ శ్రీ విజేందర్ కుమార్ ఆధ్వర్యంలో వి డి సి ఏ వారు శనివారం వికారాబాద్‌లో చెస్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించబడింది. జిల్లాలోని వివిధ పాఠశాలలో నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయవాది రాఘవ నాయక్ , శ్రీ కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్, డాక్టర్ మురళి, చెస్ కోచ్ పి. అనిల్ కుమార్ హాజరై విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ చెస్ ఆట విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, ఓర్పు నిర్ణయాత్మక సామర్థ్యాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు, విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ ప్రశంసాపత్రా లను ముఖ్య అతిథులు అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇటువంటి పోటీలు తరచూ నిర్వహించాలని కోరారు. విద్యార్థుల్లో చెస్‌పై ఆసక్తిని పెంపొందించడం మేధో వికాసాన్ని ప్రోత్సహించడమే ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో, సాల్మన్ రాజ్, మౌనిక ఇతర నిర్వాహ కులు విశేష కృషి చేశారు. వారి సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు

# ప్రమాణ స్వీకారంలో గైర్హాజరు లో నూతన సర్పంచులు

### వెన్నంపల్లి సహకార సంఘం కార్యక్రమంలో కనిపించని పలువురు ప్రజాప్రతినిధులు


**సైదాపూర్ సెప్టెంబర్ 12 ( పీపుల్స్ డైరీ) :** సైదాపూర్: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పరిధిలోని పలు గ్రామాల సర్పంచులు కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. వెన్నంపల్లి సహకార సంఘం పరిధిలోని వెన్నంపల్లి, ఆరేపల్లి లస్మాన్నపల్లి ఏక్లాస్‌పూర్, సోమారం, గర్రెపల్లి గ్రామాల సర్పంచుల గైర్హాజరుపై పలువురు ఆసక్తిగా చర్చించుకున్నారు. సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం వంటి కార్యక్రమానికి పరిధిలోని ప్రజాప్రతినిధులు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతారని భావించినప్పటికీ, పలువురు సర్పంచులు కార్యక్రమానికి దూరంగా ఉండటం హాట్ టాపిక్‌గా మారింది. అయితే వారి గైర్హాజరుకు అసలు కారణాలు ఏమిటన్నది తెలియాల్సి ఉంది.

# శంకరపట్నం మండల బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా కునారపు శ్రీనాథ్



**శంకరపట్నం సెప్టెంబర్ :12 పీపుల్స్ డైరీ:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శంకరపట్నం మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా కునారపు శ్రీనాథ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ శంకరపట్నం మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తారం గ్రామానికి చెందిన శ్రీనాథ్‌కు ఈ బాధ్యతలను అప్పగించినట్లు అనిల్ పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణను పాటిస్తూ, మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని శ్రీనాథ్‌కు సూచించినట్లు ప్రకటనలో తెలిపారు. కాగా తనపై నమ్మకంతో బిజెపి సోషల్ మీడియా మండల కన్వీనర్ గా నియమించిన బిజెపి కుటుంబ సభ్యులకు శ్రీనాథ్ ధన్యవాదములు తెలిపారు.

# మద్యం తాగితే క్యాన్సర్ ముప్పు జాగ్రత్త




**గన్నేరువరం :** మద్యం తాగితే క్యాన్సర్కు నొప్పు జాగ్రత్త మద్యం సేవించడం వల్ల ప్రతిరోజు అత్యంత పరిమితంగా తీసుకుంటే ఆరోగ్యానికి ఎటువంటి హాని ఉండదని బిజెపి మండల ఉపాధ్యక్షుడు గాలి పెల్లి శంకర్ తెలిపారు కానీ అది మౌత్ బుక్కల్ ముకో సా ( బుగ్గ లోపల) క్యాన్సర్ ప్రమాదాన్ని 50% పెంచుతుంది మధ్య సేవనం లాలాజల ప్రవాన్ని తగ్గిస్తుంది మైక్రో బయోం అసమాతుల్యతకు దారితీస్తుందని ఆర్వార్డ్ హెల్త్ పరిమితి మించితే క్యాన్సర్ ముప్పు ఏర్పడుతుందని గన్నేరువరం బిజెపి మండల ఉపాధ్యక్షులు గాలిపల్లి శంకర్ తెలిపారు

# మండల కేంద్రంలోని విద్యుత్ కోతలు లో వోల్టేజ్ సమస్యలు



**గన్నేరువరం :** విద్యుత్ కోతలు సమస్యలతో పంటలు ఎండిపోతుండడంతో గన్నేరువరం సబ్ స్టేషన్ శుక్రవారం నాడు ధర్నా నిర్వహించారు కరెంటు కోతలతో వరి పంటలు ఎండిపోతున్నాయని వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ఇవ్వాలని లో వోల్టేజ్ సమస్యతో మోటర్లు కాలిపోతున్నాయని బిజెపి మండల ఉపాధ్యక్షులు గాలి పెల్లి శంకర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాసింపేట సబ్ స్టేషన్ నుండి కాకుండా జంగాపల్లి132/33 సబ్ స్టేషన్ నుండి నేరుగా విద్యుత్ సరఫరా చేయాలని గాలి పెల్లి శంకర్ ఒక ప్రకటనలో కోరారు మైలారం గ్రామంలో 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు గన్నేరువరం సబ్ స్టేషన్ లో 5.5 ట్రాన్స్ఫార్మర్ స్థానంలో8.5 పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి మైలారం ఫీడర్ 8.5 ట్రాన్స్ఫార్మర్ తో పాటు మైలార్ మైలారం చాకలివానిపల్లి కొత్త డి టి ఆర్ రైతు వేదికక్కడ, 11 కె.వి లైన్ కు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు

# నందమూరి అభిమానుల స్టేట్ కన్వీనర్ జీఎల్ శ్రీధర్‌కు ఘన స్వాగతం



**చిలుకూరు :** చిలుకూరు : తిరుపతిలో దేవదర్శనం ముగించుకుని కోదాడ మీదుగా ప్రయాణిస్తున్న నందమూరి అభిమానుల కన్వీనర్ జీఎల్ శ్రీధర్ వారి మిత్రులు సాయిబాబా, సాంబా రెడ్డి, బద్రినారాయణ, మురళీ, శ్రీధర్లను కోదాడలోని తారా టీ స్టాల్ వద్ద నందమూరి అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు తూనం వెంకటేశ్వరరావు, చిలుకూరు మండలం రామాపురంకు చెందిన బాలకృష్ణ ఫ్యాన్స్ కోదాడ టౌన్ అధ్యక్షుడు షేక్ మీరాసాహెబ్ ఆధ్వర్యంలో అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జీఎల్ శ్రీధర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.



## ఫ్లోరల్ వైబ్స్‌లో మృణాళ్ ఠాకూర్.. క్లాసీ లుక్ అదుర్స్!

టాలీవుడ్ లో 'సీతారామం' లో సీతగా నటించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మృణాళ్ ఠాకూర్, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలతో నెటిజన్లను కట్టిపడేస్తోంది. జిమ్మెర్‌మాన్ డిజైనర్ ఫ్లోరల్ డ్రెస్‌లో దేవకన్యలా మెరిసిపోతూ ఆమె ఇచ్చిన పోజులు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. చిరునవ్వుతో, చందమామలాంటి అందంతో మెరిసిపోతున్న మృణాళ్‌ను చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. సోషల్ మీడియాలో నిమిషాల్లో వైరల్ అయిన ఈ పిక్స్ ఫ్యాషన్ ప్రియులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ విశేషాలు చూద్దాం.. తాజా ఫోటోషూట్ కోసం మృణాళ్ ఠాకూర్ 'జిమ్మెర్‌మాన్' బ్రాండ్‌కు చెందిన 'డేలైట్ టైర్డ్ మ్యాక్సీ డ్రెస్'ను ఎంచుకుంది. ఫ్లోరల్ డిజైన్, నూడుల్ స్ట్రాప్స్, లేస్ అప్ ఫిట్టెడ్ బోడిస్‌తో ఉన్న ఈ మల్టీ లేయర్డ్ అవుట్‌ఫిట్ ఆమెకు రాయల్ అండ్ రోమాంటిక్ వైబ్‌ను తెచ్చిపెట్టింది. ఇక మూడు వరుసల ప్లీటెడ్ టైర్స్, ఎంబ్రాయిడరీ లేస్ ట్రిమ్స్ ఈ డ్రెస్సింగ్‌కు మరింత గ్రాండ్ లుక్‌ని ఇచ్చాయి. ఈ లగ్జరీ అవుట్‌ఫిట్‌కు జతగా 'ఆక్వాజురా' బ్రాండ్ హై హీల్స్, 'బ్లూమ్' నుంచి ప్రత్యేకమైన సీషెల్ చార్మ్ నెక్లెస్ ధరించి ఎంతో స్టైలిష్‌గా కనిపించింది. వదులైన అలల జుట్టు, సహజమైన గ్లోయింగ్ మేకప్‌తో వెలుతురులో మెరిసిపోతున్న పిక్స్‌ను షేర్ చేస్తూ "డ్రెస్ తిప్పుతూ.. హృదయం నవ్వుతూ.. సంతోషం అంటే ఇదేనేమో!" అంటూ లవ్లీ క్యాప్షన్ ఇచ్చింది.


## ట్రైలర్ లేకున్నా ఫుల్ హైప్..




సినిమా వస్తుందంటే ముందుగా టీజర్.. ఆ తర్వాత ట్రైలర్.. రిలీజ్ కు ముందు వరుస ప్రమోషన్స్.. ఇదే ఇప్పటివరకు బడా సినిమాల ఫార్ములా. కానీ ది ప్యారడైజ్ ఆ ఫార్ములాను కాస్త పక్కన పెట్టేసింది. సెప్టెంబర్ 24న థియేటర్లలోకి రాబోతున్న ఆ సినిమాకు ట్రైలర్ ఉండదని హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రైలర్ లేకుండానే ఫుల్ హైప్ కొనసాగుతుండటం.. నెక్స్ట్ సినిమాలు కూడా ఇదే రూట్ ఫాలో అవుతాయా అనే చర్చ మొదలైంది. సాధారణంగా సినిమాకు ట్రైలర్ ఇంపార్టెంట్. ముఖ్యంగా రిలీజ్ దగ్గర పడే కొద్దీ ట్రైలర్ ద్వారా అంచనాలను మరో రేంజ్ కు తీసుకెళ్లాలని మేకర్స్ చూస్తుంటారు. కానీ ప్యారడైజ్ విషయంలో మాత్రం ట్రైలర్ కట్ చేయకూడదనే నిర్ణయం తీసుకున్నారు. నిజానికి మూవీ టీమ్ మొదట ట్రైలర్ రిలీజ్ చేయాలని అనుకుంది. కానీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. రిలీజ్ డేట్ దగ్గరపడుతోంది. ఇలాంటి సమయంలో ట్రైలర్ కట్ చేయడానికి 4–5 రోజులు పడుతుంది. ఆ టైమ్ ను ట్రైలర్ కోసం కేటాయిస్తే.. సినిమా వర్క్ బర్డెన్ దృష్టి తగ్గే ఛాన్స్ ఉంటుంది. అందుకే ట్రైలర్ కంటే సినిమాకే ఎక్కువ టైమ్ ఇవ్వాలని డిసైడ్ అయింది. ప్రమోషన్ కోసం కొత్త కంటెంట్ రెడీ చేయడం కంటే.. థియేటర్లలోకి వెళ్లే అసలు కంటెంట్ ను మరింత స్ట్రాంగ్ గా సిద్ధం చేయడానికే టైమ్ ఇచ్చింది. మరోవైపు ఓవర్సీస్ ప్రీమియర్స్ కోసం కంటెంట్ ను ముందుగానే అందించాల్సి ఉంటుంది. దీంతో ఇప్పుడు ఒక్కో గంట కూడా చాలా వాల్యుబుల్.



## హనుమాన్ అంశ్ వెనుక త్రివిక్రమ్ ప్లాన్ ఇదేనా?




హనుమాన్ అంశ్.. ఈ సినిమాకు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో మరో ప్రత్యేకమైన కనెక్షన్ ఏర్పడింది. హిందీలో ఇప్పటికే మంచి సక్సెస్‌ను అందుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 18న త్రివిక్రమ్ సమర్పణలో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సాధారణంగా ఒక డబ్బింగ్ సినిమాను మరో భాషలోకి తీసుకురావడం అంటే అక్కడి మార్కెట్‌కు తగ్గట్టుగా ప్రమోషన్ చేయడం వరకే పరిమితమవుతుంది. కానీ హనుమాన్ అంశ్ విషయంలో త్రివిక్రమ్ పేరు కేవలం సమర్పకుడిగా కాకుండా, సినిమాకు సరైన కాంటెక్స్ట్‌ను క్రియేట్ చేసే అంశంగా మారే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం త్రివిక్రమ్ చేస్తున్న ఆదర్శ కుటుంబం కూడా ఫ్యామిలీ, ఎమోషన్స్, విలువల నేపథ్యంలో తెరకెక్కుతున్న ప్రాజెక్ట్‌గా ఆసక్తిని పెంచుతోంది. అంతేకాదు, పురాణాలు, ఇతిహాసాలు, భారతీయ సంస్కృతికి సంబంధించిన అంశాలను తన రచనల్లో ప్రత్యేకంగా ఉపయోగించే త్రివిక్రమ్.. ఆదర్శ కుటుంబం తర్వాత ఎన్టీఆర్‌తో కలిసి గాడ్ ఆఫ్ వార్ చేయబోతున్న విషయం తెలిసిందే. అంటే ఒకవైపు ఆయన ప్రస్తుతం చేస్తున్న సినిమా ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా కుటుంబ నేపథ్యాన్ని టచ్ చేస్తుంటే.. మరోవైపు ఆయన తర్వాతి ప్రాజెక్ట్ మైథాలజీ వైపు అడుగులు వేయనుండటం అందరికీ ఆసక్తిని కలిగిస్తోంది. ఇలాంటి టైమ్ లో హనుమాన్ అంశ్‌ను తెలుగు ఆడియన్స్ ముందుకు తీసుకురావడం యాదృచ్ఛికంగా కనిపించినా, మార్కెటింగ్ పరంగా మాత్రం ఇంట్రెస్టింగ్ కాంబినేషన్‌గా మారొచ్చు. ముఖ్యంగా పురాణాలు, ఆధ్యాత్మికత, భారతీయ కథనాలపై ఆసక్తి ఉన్న తెలుగు ఆడియన్స్‌కు త్రివిక్రమ్ పేరు ఈ సినిమాపై అదనపు నమ్మకాన్ని కలిగించే అవకాశం ఉంది. హనుమంతుడి నేపథ్యంతో వచ్చిన కథకు త్రివిక్రమ్ వంటి రైటర్, డైరెక్టర్ ప్రెజెంటర్ గా ఉండటం వల్ల తెలుగు రిలీజ్‌కు ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే ఛాన్స్ ఉంది.

## సొంత బిడ్డవి కాదు..బిస్కెట్ ప్యాకెట్‌తో ఫ్రీగా వచ్చావ్ అన్నారు!

బాలీవుడ్ లో ఆలియా భట్ కెరీర్ దేదీప్య మానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. ఓ వైపు సినిమాలు చేస్తూనే మరో వైపు కుటుంబ జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. అయితే కథల విషయంలో మాత్రం తొందరపడటం లేదు. సరైన కథలు వస్తే తప్ప కమిట్ అవ్వడం లేదు. పారితోషికం భారీగా ఆపర్ చేస్తున్నా? నచ్చిన కథలకే కమిట్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా -డోంట్ బీ షై- ఈవెంట్ లో అలియాభట్ అక్క షాహిన్ బట్ తో ఉన్న చిన్న నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఓ కార్యక్రమంలో భాగంగా రేజ్‌బెయిట్ ( ఇతరులను కావాలని కోపం తెప్పించడం లేదా చిరాకు పెట్టడం) అనే అంశంపై మాట్లాడాల్సిందిగా ఆలియాను కోరారు. దానికి అలియా భట్క ఇలా స్పందించారు. చిన్నతనంలో తన సోదరి షాహీన్ తనను నిరంతరం కోపానికి గురిచేసేదని తెలిపారు. తనకు నాలుగేళ్ల వయస్సు ఉన్నప్పుడు -నువ్వు అమ్మానాన్నల (మహేష్ భట్, సోని రజ్దాన్) సొంత బిడ్డవి కావు.. పార్లే-జి బిస్కట్ ప్యాకెట్‌తో ఫ్రీగా వచ్చావు అని చెప్పి ఏడిపించేదని ఆలియా భట్ నవ్వుతూ వెల్లడించారు. చిన్నప్పుడు షాహీన్ చేసిన ఈ సరదా వ్యాఖ్యలు తనను తీవ్రంగా కోపానికి గురిచేసేవని, ఆ వయసులో అదే నిజమని నమ్మి ఏడ్చేదాన్ని అన్నారు. అక్కచెల్లెళ్ల మధ్య ఉండే చిన్ననాటి చిలిపి గొడవలు, ఆటపట్టించడాలు తమ మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేసాయన్నారు. ఇదే వేదికపై ఆలియా భట్ తన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుని ఎమోషనల్ అయ్యారు. 2012లో కరణ్ జోహార్ దర్శకత్వంలో తెరకెక్కిన -స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్- చిత్రం ద్వారా అలియభట్ కథానాయికగా పరిచయమైన సంగతి తెలిసిందే. సరిగ్గా 14 ఏళ్ల క్రితం నటిగా ఇండస్ట్రీలోకి వచ్చిన అలియా ఇప్పుడు ఒక నిర్మాతగా తన ప్రాజెక్ట్ ద్వారా నలుగురు కొత్త నటీనటులను పరిచయం చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.

## గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ



**మట్టెవాడ, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారి ఆధ్వర్యంలో రోటరీ డిజిగ్నేటెడ్ కార్యక్రమంలో భాగంగా శనివారం కాశిబుగ్గ, శంభునిపేట ప్రైమరీ హెల్త్ సెంటర్ల లో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యక రమైన శిశువుకు జన్మనివ్వడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, వైద్యుల సూచనలు పాటించడం తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా డిఎంహెచ్ఓ డాక్టర్ బొమ్మన రాజారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమ చైర్మన్ డాక్టర్ హరి రమాదేవి ఆరోగ్య సూచనలు అందించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ అఖిల్, డాక్టర్ అనిత, డాక్టర్ సాజిద పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా రూ. 25 వేల విలువైన ఖర్జూర, ప్రోటీన్ పౌడర్, చిక్కిస్, ఫ్రూట్స్ తో కూడిన 80 కిట్స్ గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ వరంగల్ అధ్యక్షుడు అనంతుల కుమారస్వామి, కార్యదర్శి చందా రఘువీర్, కోశాధికారి చెరుకు రాజేందర్ రెడ్డి, సంద్రు శ్రీకాంత్, మామిడాల రమేష్ బాబు, ముసుకు భాస్కర్ రెడ్డి, జల్లిపల్లి మురళీధరాచారి, పుస్కూరి ధర్మేంద్ర, శివ్వా వెంకటేశ్వర్లు, తోట వెంకట నాగరాజు, నిమ్మల సదానందం, సమ్మయ్య తదితర రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



**మట్టెవాడ, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా ప్రకాశరావు ఆధ్వర్యంలో శనివారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఆర్ఎన్.టి రోడ్డులోని సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గుండా ప్రకాష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులనే ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ ఐతా ప్రసాద్, సిబ్బంది అజయ్, శ్రీలత, లావణ్య, రమాదేవి, పూజ, ప్రియాంక, మౌనిక, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూన కుటుంబానికి పరామర్శ



**కేసముద్రం, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ మార్కెట్ డైరెక్టర్ కూన భద్రాద్రి తల్లి, ప్రముఖ జర్నలిస్ట్ కూన శ్రీను నానమ్మ కూన మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మి గౌడ్ సోమవారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో ఆయన వెంట సామల నరసయ్య, కూన సారయ్య, మంద విక్రమ్, నీలం సుమన్, రవి తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు మైనారిటీ పాఠశాల విద్యార్థులు



**కేసముద్రం, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** ఈ నెల 10, 11 తేదీల్లో కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన డెబ్బయ్యవ మండల స్థాయి బంతి, కబడ్డీ, ఖో–ఖో పోటీలలో తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు మహ్మద్ నసీరుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ పదిహేడేళ్ల లోపు విభాగంలో నజీర్, అన్వర్, ఖో–ఖో విభాగంలో ఆలీఫ్, పద్నాలుగేళ్ల లోపు ఖో–ఖో విభాగంలో సాత్విక్, అసద్, అర్షద్ ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల ప్రాంతీయ సమన్వయ అధికారి జంగా సతీష్, క్రీడా అధికారి సోమేశ్వర్, జిల్లా క్రీడల అధికారి రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో మంచిగా ఆడి పాఠశాలకు, మైనారిటీ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# చాలా రోజుల తర్వాత కురిసిన జడివాన..

## రైతన్నల మోములో ఆనందం, చిన్నారుల కేరింతలు

**కేసముద్రం, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ):** మండలంలో చాలా రోజుల తర్వాత శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ప్రజలు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు. గత కొన్ని వారాలుగా ఎండ తీవ్రత, ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం చల్లని ఉపశమనాన్ని ఇచ్చింది.

**రైతుల ముఖాల్లో చిరునవ్వు...**

ఈ వర్షం వ్యవసాయానికి ఎంతో మేలు చేస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లు వేసిన రైతులకు, పత్తి, మొక్కజొన్న, కంది వంటి పంటలు వేసిన రైతులకు ఈ వాన జీవం పోసినట్లయింది. చెరువులు, కుంటల్లోకి నీరు చేరడంతో భూగర్భ జలాలు పెరుగుతాయని, పంటలు ఏపుగా పెరుగుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో నీరు నిలిచి రైతన్నల కళ్ళలో ఆనందం కనిపిస్తోంది.

**చిన్నారుల ఆటపాటలు ...**

వాన పడుతుండగానే చిన్నారుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పాఠశాలల నుండి ఇంటికి వచ్చిన పిల్లలు గొడుగులు పట్టుకుని వానలో తడుస్తూ ఆటపాటలతో కేరింతలు కొడుతూ సందడి చేశారు. గొడుగు పట్టుకుని వానలో నిలబడిన చిన్నారి చిరునవ్వుతో కనిపిస్తున్న దృశ్యం అందరినీ ఆకట్టుకుంటోంది. పెద్దలు సైతం వానను చూస్తూ చల్లని వాతావరణాన్ని ఆస్వాదించారు. మొత్తానికి చాలా రోజుల తర్వాత పడిన ఈ వానతో మండలమంతా చల్లబడి, ప్రకృతి పచ్చదనంతో కళకళలాడుతోంది.



## బీజేపీలో చేరిన క్లస్టర్ ఇంచార్జ్ మామిండ్ల మోహన్ రెడ్డి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట నియోజక వర్గంలో భారతీయ జనతా పార్టీ ఆదరణ పుంజుకుంటోంది. నల్లబెల్లి మండలం మామిండ్లవీరయ్యపల్లెకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ మామిండ్ల మోహన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. మండల బీజేపీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో మోహన్ రెడ్డి బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీకి రోజురోజుకూ ప్రజల నుంచి,వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తల నుంచి పెరుగుతున్న మద్దతుకు ఈ చేరిక నిదర్శనమన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేసి,ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో రాణా ప్రతాప్ రెడ్డి ప్రజలకు చేస్తున్న సేవ విధానం పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్‌రావు, మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మారం క్రాంతి కుమార్, యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్యం ఆరోగ్యంపై కొండా సురేఖ ఆరా

**మట్టెవాడ, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ):** తన మాజీ ఓఎస్డీ సుమంత్ తండ్రి నార్ల సుబ్రహ్మణ్యం అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు కొండా సురేఖ శనివారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. సుబ్రహ్మణ్యం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి సుబ్రహ్మణ్యం ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. ఆయనకు అవసరమైన మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులకు సూచించారు.

## కిశోర బాలికల సంఘాలకు అవగాహన



**కేసముద్రం, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కిశోర బాలికల సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికలకు ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం, చదువు ప్రాధాన్యత, బాల్య వివాహాల నివారణ, ఆత్మరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలిక లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తీసుకోవా ల్సిన చర్యలను వివరించారు. సంఘాల ద్వారా ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని, ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఓఏలు గంధసిరి లావణ్య మోడెం హరిణి అంగన్వాడీ ముత్యాల రేణుక కెంచ సౌందర్య కిశోర బాలికలు, మహిళా సంఘ సభ్యులు వెంకటమ్మ నవీన సృజన యాకాంత పాల్గొన్నారు.



### ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న

## ప్రైవేట్ పాఠశాల

**రెండవ శనివారం సెలవు పాటించకుండా**

**తరగతులు - తిరుగుతున్న స్కూల్ బస్సు**

**కేసముద్రం,సెప్టెంబర్ 12(పీపుల్స్ డైరీ):** ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ కేసముద్రం మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాల రెండవ శనివారం కూడా తరగతులు నిర్వహిస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. కేసముద్రం(వి)లో ఉన్న శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌కు చెందిన బస్సు రెండవ శనివారం అయినప్పటికీ విద్యార్థులతో రోడ్డుపై తిరుగుతున్న దృశ్యాలు స్థానికులు తీసిన ఫోటోలో కనిపిస్తున్నాయి. బస్సులో విద్యార్థి ఉండటం స్పష్టంగా కనిపిస్తోంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి నెల రెండవ శనివారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు. అయినప్పటికీ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సిలబస్ పేరుతో సెలవు రోజున కూడా బడులు నడుపుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# పల్లె ప్రజలకు ఉచిత వైద్య సేవలు

**అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం.. భట్టి విక్రమార్క యువసేన సహకారం**



**ఖమ్మం, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో వి.వెంకటాయపాలెం ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క యువసేన సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. హైదరాబాద్ లకిడికపూల్ నుంచి వచ్చిన గ్లెనీగల్స్, ఫోర్టిస్ నెట్‌వర్క్ ఆసుపత్రుల వైద్య బృందం శిబిరంలో పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించింది. గుండె, మహిళల ఆరోగ్యం, కంటి, దంత, జీర్ణకోశ, శ్వాసకోశ తదితర విభాగాల్లో నిపుణులైన వైద్యులు సేవలందించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులో లేని ప్రజలకు నిపుణులైన వైద్యులను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శిబిరాన్ని విజయవంతం చేసిన వైద్య బృందం, ఆసుపత్రుల సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వల దుర్గాప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సర్పంచ్ కాప ఆదినారాయణ, కిలారి అనిల్ కుమార్, భరత్ తివారి, కిలారు వెంకటరమణ, యంద్రతి మురళీ కృష్ణ, మేకల రాజు, తగరం నాగరాజు, కన్నెగంటి హర్ష, గుర్రముచ్చు నాగరాజు, ఉప సర్పంచ్ గుగులోత్ ప్రవీణ్ కుమార్, పంది రాజు, టీ.శ్రీను తదితరులున్నారు.

# ఓటర్ల నిర్ధారణ ప్రక్రియలో తీవ్ర జాప్యం

## గంటల తరబడి నిరీక్షణ - అధికారుల అలసత్వంతో తీవ్ర ఇబ్బందులు



**నర్సంపేట, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తీవ్ర జాప్యంతో సాగుతోందని వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ ఆరోపించారు. గత కొన్ని నెలలుగా ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా నమోదైన వివరాల్లో తప్పులు దొర్లడంతో, సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఓటు నిర్ధారణ కోసం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో గత కొన్ని రోజులుగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం రోజు బి.ఎల్.ఓ ల సూచన మేరకు ఉదయం 10 గంటలకే నోటీసులు అందిన ఓటర్లు వాసవి కళ్యాణ మండపానికి చేరుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటలు దాటుతున్నప్పటికీ సంబంధిత ఎమ్మార్వో రాకపోవడంతో, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా బాల్నే జగన్ మాట్లాడుతూ వార్డుల వారీగా బి.ఎల్.ఓలు ఓటర్లకు ఒక నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించి, ఆ సమయానికే వచ్చేలా ప్రణాళిక రూపొందిస్తే ప్రజలకు ఈ ఇబ్బందులు తప్పుతాయని సూచించారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఓటర్లకు ఇబ్బంది కలగకుండా వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## భక్తుల కోసం 'వినాయక వ్రతకల్పం' పుస్తక ఆవిష్కరణ



**ఖమ్మం, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ వ్యాపారవేత్త, ఖమ్మం క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, గెల్లా గ్రాండ్ అధినేత గెల్లా రవి భక్తుల కోసం ప్రత్యేకంగా ముద్రించిన 'శ్రీ వినాయక వ్రతకల్పం' పుస్తకాన్ని గెల్లా గ్రాండ్‌లో ఆవిష్కరించారు. వినాయక పూజా విధానం ప్రతి భక్తుడికి సులభంగా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని ముద్రించినట్లు తెలిపారు. గెల్లా రవి మాట్లాడుతూ హిందువుల పండుగల్లో వినాయక చవితికి విశిష్ట స్థానం ఉందన్నారు. భాద్రపద శుద్ధ చవితి రోజున విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా జీవితంలోని విఘ్నాలు తొలగిపోవాలని కోరుకుంటారని తెలిపారు. సంప్రదాయబద్ధమైన పూజా విధానాన్ని అందరికీ అందించాలనే ఉద్దేశంతో పుస్తకాన్ని భక్తులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, ప్రముఖ వ్యాపారవేత్త కల్వకుంట్ల గోపాల్, సీనియర్ జర్నలిస్ట్, వాసవి జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక సభ్యులు టీఎస్ చక్రవర్తి మాట్లాడుతూ... వినాయక చవితి సందర్భంగా భక్తులకు ఉపయోగపడే పూజా విధానాన్ని పుస్తక రూపంలో అందించడం అభినందనీయమన్నారు. గెల్లా రవి సేవాభావంతో, సాదాసీదాగా ఉంటూ సమాజంలోని అన్ని వర్గాలతో కలిసిమెలిసి ఉంటారని కొనియాడారు. కార్యక్రమంలో పులిపాటి వాసవి నగర్ అధ్యక్షులు కొదుమూరి భద్రయ్య, తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య రాష్ట్ర అధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీకాంత్, జిల్లా ఆర్య వైశ్య సభ నాయకులు బూర్లే పుల్లారావు, వ్యాపారవేత్తలు గెల్లా శ్రావణ్, గెల్లా సుజన్ కుమార్, వందనపు కరుణాకర్ తదితరులున్నారు.



# వినాయక కమిటీ సభ్యులతో పోలీసుల సమావేశం

**చిట్యాల, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల పోలీస్ స్టేషన్‌లో చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై సతీష్ ఆదేశాల మేరకు ఎస్ఐ పోచంపల్లి సతీష్ వినాయక మండపాల కమిటీ సభ్యులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ రాబోయే వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ?ఈ సమావేశంలో వినాయక మండపాల నిర్వహణకు సంబంధించి కీలక నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. నిర్వాహకులు అందరూ ముందస్తుగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాలన్నారు. దీనికోసం అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కమిటీ సభ్యులలో ఎవరో ఒకరు తప్పనిసరిగా ఎప్పుడూ మండపం వద్దే అందుబాటులో ఉండాలన్నారు. మండపాల వద్ద డీజేల వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదన్నారు. పండుగను పూర్తిగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని రాత్రి 10 గంటల తర్వాత పెద్ద సౌండ్స్‌తో పాటలు పెట్టకూడదని విద్యుత్ కనెక్షన్ కోసం సంబంధిత విద్యుత్ శాఖ నుండి విధిగా అనుమతి తీసుకోవాలన్నారు. రోడ్లకు ఎలాంటి అంతరాయం కలగకుండా రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డుకు పక్కగా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని మండపాలు ఏర్పాటు చేసే స్థలానికి సంబంధించి సంబంధిత యజమాని అనుమతి పొందాలని సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి మండపం వద్ద తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వారి సైబర్ పోస్టర్లను ప్రదర్శించాలని తెలిపారు. సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించాలి - గణపురం సీఐ కరుణాకర్‌రావు



**గణపురం, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని గణపురం సీఐ కరుణాకర్ రావు సూచించారు. వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో శనివారం గణపురం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ బి.అశోక్ ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వినాయక మండపాల నిర్వాహకులు నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. మండపాల ఏర్పాటుకు ముందుగానే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని పోలీసుల అనుమతి పొందాలని తెలిపారు. మండపాల వద్ద భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుత పరిస్థితుల్లో పెరు గుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి వినాయక మండపం వద్ద తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ప్రదర్శించాలని సూచించారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా సైబర్ నేరానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిం చాలని సీఐ కోరారు. పోలీసులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు సమన్వయంతో పనిచేస్తే వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గణపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది, వివిధ వినాయక ఉత్సవ కమిటీల నిర్వాహకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సీఐని కలిసిన నాయకులు

**చిట్యాల, సెప్టెంబర్ 12(పీపుల్స్ డైరీ) :** చిట్యాల నూతన సిఐ సతీష్ ను మరియు టేకుమట్ల ఎస్సై జి అమూల్య ను ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మరియు టేకుమట్ల మండల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టేకుమట్ల ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ రేణికుంట్ల సంపత్ మాదిగ ఆధ్వర్యంలో నూతన సిఐ ని మరియు టేకుమట్ల ఎస్సై జి అమూల్య ను కలిసి నూతనంగా ఏర్పడిన ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ మరియు ఎమ్మెస్పి టేకుమట్ల మండల అధ్యక్షులు మాడుగుల వీరయ్య మాదిగ మరియు మండల కమిటీల పరిచయ కార్యక్రమం చేయడం జరిగింది. తదనంతరం నూతనంగా వచ్చిన సిఐకి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాం రాంచందర్ మాదిగ, కన్నూరి సారయ్య మాదిగ, అక్కల రాజయ్య మాదిగఎమ్మెస్పి మండల గౌరవ అధ్యక్షులు అంబాల సారయ్య మాదిగ అధికార ప్రతినిధి అక్కల భద్రయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి ఇల్లందుల శంకర్ మాదిగ మండల కోశాధికారి మచ్చ పైడి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో 583 కేసులు పరిష్కారం



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** లోక్ అదాలత్‌లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లేనని ఇల్లందు జడ్జి స్వరూప కాటం అన్నారు. శనివారం ఇల్లందు కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి స్వరూప కాటం మాట్లాడుతూ.. కక్షిదారులు పంతాలకు పోకుండా రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవడం ద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా అవుతాయని తెలిపారు. గృహ హింస, మనోవర్తి, చెక్ బౌన్స్, సివిల్ దావాలు తదితర రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో ఒకసారి రాజీ కుదిరితే పైకోర్టుకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లో 583 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కక్షిదారులకు జడ్జి స్వరూప కాటం చేతుల మీదుగా అరటిపండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు అందజేశారు. కార్యక్రమంలో ఎస్టి న్యాయవాదల రాష్ట్ర కార్యదర్శి సూర్ణపాక సత్యనారాయణ, ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.యం.డి. కాసిం, సీనియర్ న్యాయవాదులు బాలకృష్ణ, దంతాల ఆనంద్, పప్పుల గోపీనాథ్, జూనియర్ న్యాయవాదులు కీర్తి కార్తిక్, మామిడి సత్య ప్రకాష్, పైల జయప్రకాష్, కే. ఉమామహేశ్వరరావు, ఎస్. బన్సీలాల్, కోర్టు సూపరింటెండెంట్ శ్రీరంగం రామకృష్ణ, పోలీసు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### వర్షాన్ని సైతం లెక్కచేయకుండా..

# సొంత ఖర్చుతో శుభ్రత పనులు

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ఇల్లందు మున్సిపాలిటీ 13వ వార్డులో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి స్వంత ఖర్చుతో శుభ్రత పనులు చేపట్టారు. కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జేసీబీని ఏర్పాటు చేసి వార్డులోని ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. వార్డులో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సాంబమూర్తి తెలిపారు. ప్రజల సమస్యల పట్ల బాధ్యతగా స్పందిస్తూ సొంత ఖర్చుతో శుభ్రత పనులు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సేవ పట్ల ఆయన చూపుతున్న చొరవ, సేవాభావం అభినందనీయమని పేర్కొన్నారు.

# ప్రకృతిని కాపాడుదాం... మట్టి వినాయకుని పూజిద్దాం...

## ఫ్రోబెల్‌లో పర్యావరణహిత వినాయకుల తయారీ

**గణపురం, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** సంప్రదాయాలను కొనసాగిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలనే సందేశంతో గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్‌లో పర్యావరణ హిత వినాయక విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మట్టి, ఇతర సహజసిద్ధమైన పదార్థాలతో వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలను స్వయంగా తయారు చేశారు. ప్రకృతిని కాపాడుతూ పండుగలు జరుపుకోవాలి అనే సందేశాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. 'సంప్రదాయాన్ని జరుపుకుందాం--ప్రకృతిని కాపాడుకుందాం.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, హానికర రసాయనాలకు దూరంగా ఉండండి' అంటూ విద్యార్థులు నినాదాలు, ప్రసంగాల ద్వారా అవగాహన కల్పించారు. మట్టి విగ్రహాల తయారీ విధానాన్ని ఉపాధ్యాయుల సూచనలతో నేర్చుకున్న విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. కృష్ణ, కరస్పాండెంట్ పి. శివశంకర్, డైరెక్టర్లు ఎల్. యాదగిరి, ఎస్. జగన్‌రెడ్డి మాట్లాడుతూ... వినాయక చవితి వేడుకల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ), హానికర రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను వినియోగించడం వల్ల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. అందువల్ల మట్టి, సహజసిద్ధమైన పదార్థాలతో తయారు చేసిన పర్యావరణహిత విగ్రహాలను వినియోగించడం ద్వారా ప్రకృతిని, నీటి వనరులను కాపాడుకోవచ్చని సూచించారు. పండుగల సందర్భంగా ఏర్పడే కాలుష్యాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వారు పేర్కొన్నారు. చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందిస్తే భవిష్యత్‌లో వారు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు వినాయక విగ్రహాల తయారీలో చురుగ్గా పాల్గొనడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సంరక్షణ, నీటి వనరుల రక్షణ, కాలుష్య నివారణపై ప్రసంగాలు చేశారు. సంప్రదాయాలను గౌరవిస్తూ పర్యావరణహితంగా పండుగలను నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, బృంద స్ఫూర్తి, పర్యావరణ బాధ్యత పెంపొందడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవభావం మరింత బలపడిందని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం చురుకైన భాగస్వామ్యంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.





# కేసీఆర్‌కు కాదు...కాంగ్రెస్‌కే కుల రాజకీయాల పిచ్చి

## దళిత, గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ కృషి మరువలేనిది : ఆదూరి ప్రసాద్



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** కేసీఆర్‌కు కులపిచ్చి ఉందంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలను బీఆర్ఎస్ కామేపల్లి మండల నాయకుడు ఆదూరి ప్రసాద్ తీవ్రం గా ఖండించారు. ప్రతి అంశాన్ని కులం కోణంలో చూసే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకే ఉందని విమర్శించారు. ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ప్రజల ఓట్లను తీసుకుని దళిత, గిరిజన వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. దళిత, గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని తెలిపారు. పేద దళిత కుటుంబాల ఆర్థిక సాధికారత కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున భారతదేశంలోనే అతిపెద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం వంటి నిర్ణయాలు కేసీఆర్ సామాజిక న్యాయానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# ఘనంగా 'అరవింద' పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మహబూబాబాద్, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** మహబూబా బాద్ జిల్లా కేంద్రంలో సుమారు అర్థ శతాబ్దం పాటు విద్యా రంగంలో విశేష సేవలందించిన అరవింద విద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. బస్‌స్టాండ్ రోడ్‌లోని వర్తక సంఘ భవనంలో 1995-96 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అరవింద విద్యాసంస్థ అధినేత ఎన్. చంద్రదేవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ హోదాల్లో, ఉన్నత స్థానాల్లో స్థిరపడటం ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన రిటైర్డ్ లెక్చరర్, ఎన్.ఎస్.ఎస్ అధికారి కూరపాటి సత్యనారాయణ మాట్లాడుతూ.. సృష్టిలో స్నేహాన్ని మించినది మరొకటి లేదని స్పష్టం చేశారు. పూర్వ విద్యార్థులంతా ఇలాగే సంఘటితంగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాల ని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులంతా తమ పాఠశాల నాటి జ్ఞాపకాలను, అనుభవాలను ఒకరికొకరు ఆత్మీయంగా పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులం దరినీ ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు రఫీ, వెంకన్న, చరణ్, మహమ్మద్, గౌస్, నాగేందర్, రవీందర్, వెంకటేశ్వర్లు, సమ్మణాచారి, పరశురాం, కార్యక్రమ నిర్వాహక సభ్యులు టి.నవీన్, డి.నరేష్, ఎం.సతీష్, వి. వినోద్, ఎల్. సాంబ, జి. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కండక్టర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి

## ఎంఎస్పీ మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ మాదిగ



**చిట్యాల, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఆర్టీసీలో త్వరలో భర్తీ చేస్తామని ప్రకటించిన కండక్టర్ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఎంఎస్పీ మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ మాదిగ అన్నారు. శనివారం ఆయన చిట్యాల మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ 1500 కండక్టర్ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు వాటికి నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం సరైనది కాదు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదే శ్‌లో తెలం గాణ నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని అలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా తెలంగాణ స్వరాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభు త్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్స్ విడుదల చేసి కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్న నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి న్యాయం చేయాలన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించే అవకాశాలపై ప్రభుత్వం ఆలోచించి వారిని ఆదుకోవాలన్నారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
ఆదివారం, 13 సెప్టెంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 180


# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉత్తమ వైద్య సేవలు అందించాలి

## మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసి, నియోజకవర్గం లోని వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, సెప్టెంబరు 12 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన, వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం మధిర పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలు, ఔషధాల లభ్యత, వార్డుల నిర్వహణ, రోగుల నమోదు విధానం, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులు, బంధువులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై పూర్తి విశ్వాసంతో సేవలు పొందేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. రోగులకి సకల సౌకర్యాలు ఉండాలని మధిర హాస్పిటల్లో అన్ని వైద్య సేవలు దొరుకుతాయనే విశ్వాసాన్ని నమ్మకాన్ని మధిర ప్రజలకే కాకుండా చుట్టుపక్కల నియోజకవర్గం ప్రజలకి కల్గించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర మెడిసిన్ తో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన స్టాక్‌ను నిర్వహించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని రకాల నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ఆ లక్ష్య సాధనలో ప్రతి వైద్యుడు, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వాతావరణం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు మధిర మండలం కేంద్రంలో నూతనంగా మూడు కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నాలుగు కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అదనపు భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణ పనులు, అలాగే ఐటిఐ భవనం, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులున్నారు.



## మణుగూరుపై వరుణుడి జలధారా!

### వర్షంతో చల్లబడిన పట్టణం..

### ఆనందంలో ప్రజలు.. పులకించిన రైతుల మనసులు.

### చవితికి ముందు వరుణుడి కరుణ..

### సాగుపై రైతుల్లో కొత్త ఆశలు

**మణుగూరు సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** కొంతకాలంగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న మణుగూరు ప్రాంత ప్రజలకు వరుణుడు ఊరటనిచ్చాడు. శనివారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షాలతో మణుగూరు ప్రాంతం ఒక్కసారిగా చల్లబడింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షపు జల్లులతో పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో రైతుల్లో కొంత ఆందోళన నెలకొన్నప్పటికీ.. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వారిలో కొత్త ఆశలు నింపుతున్నాయి. పొలాల్లో తేమ పెరగడం, భూమి చల్లబడటంతో సాగు పనులకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు మరికొంతకాలం ఇలాగే కొనసాగితే పంటలకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వాన చినుకులు పడుతుంటే రైతుల ముఖాల్లో చిరునవ్వులు.. ప్రజల మనసుల్లో ఆనందం కనిపిస్తోంది. ఎండ వేడిమితో ఇబ్బంది పడిన ప్రజలకు వర్షం ఉపశమనాన్ని కలిగించింది. చిన్నారులు, యువత వర్షాన్ని ఆస్వాదిస్తుండగా.. వృద్ధులు సైతం చల్లని వాతావరణంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వినాయక చవితి పండుగకు ముందు వర్షాలు కురవడంతో పట్టణంలో పండుగ సందడి మరింత పెరిగింది. వర్షపు జల్లులతో చుట్టుపక్కల పచ్చదనం కొత్త కళను సంతరించుకుంది. చెట్లు, మొక్కలు తడిసి ముద్దవడంతో ప్రకృతి సోయగం మరింత ఆకట్టుకుంటోంది. వర్షం కోసం ఎదురు చూసిన నేలకు చినుకులు.. పంటల కోసం ఎదురు చూసిన రైతులకు ఆశలు.. చల్లదనం కోసం ఎదురు చూసిన ప్రజలకు ఆహ్లాదం అందించినట్లుగా తాజా వర్షాలు మారాయి. ఇక వర్షపు నీరు వృథాగా వెళ్లకుండా చెరువులు, కుంటలు, సాగునీటి వనరుల్లోకి చేరి భూగర్భ జలాలు పెరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. సాగుకు అవసరమైన వర్షాలు సమృద్ధిగా కురిసి ఈ ఏడాది పంటలు ఆశించిన స్థాయిలో పండాలని రైతులు ఆకాంక్షిస్తున్నారు. మొత్తంగా వరుణుడి జలధారతో మణుగూరు పులకించింది. వర్షపు చినుకులతో పట్టణం చల్లబడగా.. రైతుల్లో సాగుపై ఆశలు చిగురించాయి. వినాయక చవితి పండుగకు ముందు కురుస్తున్న ఈ వర్షాలు ప్రజల్లో మరింత ఆనందాన్ని నింపుతున్నాయి. వాన జోరు పెరగాలి.. పంటలు పండాలి.. రైతుల ఇళ్లల్లో ఆనందం వెల్లివిరియాలి అంటూ మణుగూరు ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు..



# విద్యార్థుల చేతుల మీదుగా ఎకో గణేశ్ కార్యక్రమం

**ఏన్కూరు, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగాన్ని తగ్గించి మట్టి గణపతుల తయారీని ప్రోత్సహించే ఉద్దేశంతో బురద రాఘవాపురం ఉన్నత పాఠశాలలో "ఎకో గణేశ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాల తయారీపై ప్రత్యక్ష శిక్షణ అందించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని స్వయంగా మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు. ప్రకృతికి హాని కలిగించని మట్టి గణపతులను పూజించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సాగి సుజాత మాట్లాడుతూ, పర్యావరణ హిత గణేశ్ ఉత్సవాల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పరిరక్షణ పట్ల బాధ్యత పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు తమ ఇళ్లలో, గ్రామాల్లో కూడా మట్టి గణపతులనే వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొట్ట రామారావు, పుల్లయ్య, నాగేశ్వరరావు, భావ్ సింగ్, ఇస్మాయిల్, నరేష్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలను ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయాల పరిరక్షణ రెండింటినీ సమన్వయం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో మంచి అవగాహన కల్పించింది.

# పదేళ్లుగా ఉచిత మట్టి గణపతుల పంపిణీ

## ఆదర్శంగా సుజాత--రామారావు దంపతులు

**ఏన్కూరు, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** నేటి కాలంలో పర్యావరణ పరిరక్షణ ప్రపంచవ్యాప్తంగా ప్రధాన సవాలుగా మారింది. ముఖ్యంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగం వల్ల చెరువులు, కుంటలు, నదులు కలుషితమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా భావించిన సుజాత--రామారావు దంపతులు 2016 సంవత్సరం నుంచి నిరంతరంగా ఉచిత మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి ఏనుకూరు మండల ప్రజలకు అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న ఈ దంపతులు సమాజ సేవ పట్ల ప్రత్యేక ఆసక్తి కనబరుస్తూ ప్రతి సంవత్సరం గణేశ్ చవితి సందర్భంగా వందలాది మట్టి గణపతి విగ్రహాలను స్వయంగా తయారు చేస్తున్నారు. విద్యార్థుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ పర్యావరణ హిత గణేశ్ ఉత్సవాల నిర్వహణకు ప్రజలను ప్రోత్సహిస్తున్నారు. మట్టి గణపతి విగ్రహాల ప్రత్యేకత ఏమిటంటే, నిమజ్జనం చేసిన తర్వాత అవి సహజంగా నీటిలో కలిసిపోతాయి. నీటి వనరులకు ఎటువంటి హాని కలగదు. కానీ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిలో కరగకపోవడంతో పాటు రసాయనిక రంగుల కారణంగా జల కాలుష్యానికి దారితీస్తాయి. ఈ విషయాన్ని ప్రజలకు వివరించి పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఉపయోగించాలని అవగాహన కల్పిస్తున్నారు. గత పదేళ్లుగా నిరంతరంగా సాగుతున్న ఈ కార్యక్రమం ద్వారా వేలాది మంది ప్రజలు మట్టి గణపతి విగ్రహాలను వినియోగించేలా ప్రేరణ పొందారు. ముఖ్యంగా యువతలో, విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోంది.




గణేశ్ ఉత్సవాలను భక్తి, సంప్రదాయాలతో పాటు ప్రకృతి పరిరక్షణ భావనతో నిర్వహించవచ్చని ఈ దంపతులు నిరూపిస్తున్నారు. ఈ సందర్భంగా సుజాత--రామారావు దంపతులు మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. మన పండుగలు ప్రకృతికి హాని కలిగించే విధంగా కాకుండా, ప్రకృతిని కాపాడే విధంగా ఉండాలి. మట్టి గణపతి విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి వనరులను సంరక్షించడంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించగలం. ప్రజలందరూ పర్యావరణ హిత మట్టి గణపతి విగ్రహాలను ఉపయోగించి గణేశ్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి" అని పిలుపునిచ్చారు. "మట్టి గణపతిని ఆరాధిద్దాం -- పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశంతో వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఏనుకూరు మండలంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. సమాజ హితం కోసం స్వచ్ఛందంగా చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, పర్యావరణ ప్రేమికులు అభినందిస్తున్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఏన్కూర్, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన ఇసనపల్లి నాగేశ్వరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూమృతి చెందగా,శనివారం జరిగిన దశ దిన కర్మల సందర్భంగా స్నేహితులు అందరూ కలిసి 71000 రూపాయలు నాగేశ్వరావు కుటుంబానికి అందజేశారు. స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహ బృందాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో షమీల్, నరసింహారావు, శ్రీను, అనిల్,భద్రం,రమేష్ ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రూ.30వేల పుస్తకాల వితరణ



**ఏన్కూరు., సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు గురుకుల పాఠశాలకు చెందిన1991-92 పదో తరగతి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థి తిరునగరి అనిల్ శనివారం రూ 30 వేల విలువైన పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి వితరణగా అందజేశారు. ఐఐటి, జె ఈ ఈ మెయిన్స్ పుస్తకాలతో పాటు జనరల్ నాలెడ్జి, కథల పుస్తకాలను అందజేశారు. గ్రంథాలయానికి విలువైన పుస్తకాలను అందజేసిన పూర్వ విద్యార్థి అనిల్ ను పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు, ఏటీపీ శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయురాలు ఎం.లక్ష్మి ఉపాధ్యాయులు చైతన్య, కుటుంబరావు, శివకుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్‌కిడ్జ్‌లో గణేష్ చతుర్థి సంబురాలు

**ఖమ్మం, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం గణేష్ చతుర్థి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు తమ చిట్టి చేతులతో మట్టి గణపయ్యలకు రూపం ఇచ్చి మట్టి గణపతిని పూజించాలనే సందేశాన్ని అందించారు. మట్టి గణపయ్యలతో నగరంలో పాఠశాల చిన్నారులు చైతన్య ర్యాలీ నిర్వహించారు. మట్టి గణపతులను పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలతో పూజించడం ద్వారా కాలుష్యాన్ని దూరం చేయవచ్చు అని తెలియజేస్తూ నిర్వహించిన అవగాహన ర్యాలీ నగర ప్రజలను ఆకట్టుకున్నది. పూలతో, పిండితో, పలురకాల ఆకులతో, పండ్లు, వివిధ రకాల కూరగాయలు, దినుసులతో వినాయక ఆకృతులలో ప్రతిమలను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ... మాతృ వాక్య పరిపాలన కోసం వినాయకుడు నిరంతరం మాతృ ప్రేమను చాటి చెప్పారని తెలిపారు. ఎకో ఫ్రెండ్లీగా మట్టి గణపయ్యలను పూజించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనిక రంగులతో రూపొందించిన



వినాయకులను పూజించడం ద్వారా జల కాలుష్యం, వాయు కాలుష్యం, వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం..

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నాగరాజు

**ఖమ్మం, సెప్టెంబర్ 12 (పీపుల్స్ డైరీ) :** రాజీ మార్గమే రాజ మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి, సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు తెలుపారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం ఖమ్మం న్యాయ సేవా సదన్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ...ఖమ్మం జిల్లాలో 15 లోక్ అదాలత్ బెంచ్‌ల ఏర్పాటు చేసినట్లు, ఇందులో ఖమ్మం హెడ్ క్వార్టర్ లో 9, సత్తుపల్లిలో 3, మధిరలో 3 బెంచ్ లు ఉన్నాయని అన్నారు. ప్రజలకు వేగంగా, సమర్థవంతంగా న్యాయం అందించేందుకు వీటిని ఏర్పాటుచేశామన్నారు. సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ/వైవాహిక వివాదాలు, ప్రీ-లిటిగేషన్ కేసులు, వినియోగదారుల వివాదాలు, రాజీపడదగ్గ కేసులన్నీ లోక్ అదాలత్ లో పరిష్కారం అవుతాయన్నారు. ప్రాచీన కాలం నుంచే మన సంస్కృతిలో సామరస్య పరిష్కార వ్యవస్థలు ఉన్నాయని, లోక్ అదాలత్ అనేది వివాదాలను త్వరగా, తక్కువ ఖర్చుతో ముగించే సరళమైన మార్గమని తెలిపారు. కోర్టు ఫీజులు చెల్లించి ఉంటే వాటిని సంబంధిత పక్షాలకు తిరిగి చెల్లిస్తారని, లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమైన చట్టబద్ధత కలిగి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ... సమాజంలో వివాదాలను పరస్పర అవగాహన, ఒప్పందాల ద్వారా పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అత్యంత ప్రాముఖ్యమైన వేదిక అని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల బాధితులకు, వివాదంలో ఉన్న ఇరువర్గాలకు సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు చట్టబద్ధమైన శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కోర్ట్ న్యాయమూర్తి వీ. శీనయ్య, ఎస్సీ, ఎస్టీ కోర్ట్ న్యాయమూర్తి పి.పి.కృష్ణార్జున్, కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి మహేష్ నాథ్, బార్ కౌన్సిల్ సభ్యులు ఎం.శ్రీనివాస రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్, జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి దేవీ మానస, న్యాయమూర్తులు కల్పన, శివరంజని, మురళీమోహన్, జ్యోతిర్మయి, రజని, బిందుప్రియ, ప్రవీణ్, నాగలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్యానెల్ అడ్వకేట్లు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకింగ్/ఇన్సూరెన్స్ ప్రతినిధులు, తదితరులున్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com